# తీన్మార్

తెలుగు దినపత్రిక


## ఆప్‌లో మరో ‘క్రేజీ’వాల్ ఏరి?

ఆమ్‌ఆద్మీ పార్టీ చిక్కుల్లో పడింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాంలో సీనియర్ నాయకులు ఒక్కొక్కరు జైలుకు వెళ్లడం.. మరో పక్క లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో పార్టీ నాయకత్వ లోపాన్ని ఎదుర్కొంటోంది. పార్టీకి చెందిన కీలక నాయకులు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, ప్రస్తుతం ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌లు జైల్లో ఉన్నారు. మరి పార్టీని ముందుండి నడిపించేది ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే కేజ్రీవాల్ వారసురాలిగా ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషిని తీర్చిదిద్దారన్న టాక్ వినిపిస్తోంది. ఆయన లేని సమయం లో ఢిల్లీ ప్రభుత్వం బాధ్యతలు ఆమె చూసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇక అసలు సవాలు విషయానికి వస్తే రాజకీయ నిర్ణయాలు ఎవరూ తీసుకుంటారు. పార్టీని ముందుండి నడిపించేది ఎవరూ అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీ పార్టీని ముందుండి నడిపించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రస్తుతం పార్టీ సీనియర్ నాయకులు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్, కుమార్ విశ్వాస్ లాంటి వారు లేరు.

దీంతో పార్టీలో కీలక నిర్ణయాలు ఎవరూ తీసుకోవాలో అర్థం కాని పరిస్థితి. ఆమ్‌ఆద్మీ పార్టీని 26 నవంబర్ 2012లో అధికారికంగా ప్రారంభించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి పార్టీలో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు చాలా చురుకుగా పని చేస్తూ వచ్చారు. బహిరంగసభలో కేజ్రీవాల్ పార్టీ పేరున ప్రకటించారు. దీర్ఘకాలంగా కేజ్రీవాల్ వెంటే ఉన్న సిసోడియాను ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేజ్రీవాల్ డిప్యూటీ సీఎంగా నియమించారు. ప్రస్తుతం సంజయ్ సింగ్ రాజ్యసభ ఎంపిగా రెండో టర్మ్ కొనసాగుతున్నారు. రాజ్యసభలో సింగ్ ఆప్ పార్టీ తరపున తన గొంతును బలంగా వినిపిస్తున్నారు.అదే కాకుండా పార్టీ వ్యవస్థాపకుల్లో సింగ్ కూడా ఒకరు. ఇక సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్‌కు చెందినవారు. ఆయనకు వివిధ పార్టీలతో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలతో ఆప్ సంబంధాలు మరింత బలపడేందుకు కృషి చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. దీంతో సహజంగానే ఇక పార్టీకి ఎవరు నాయకత్వం వహిస్తారు అనే ప్రశ్న తెరపైకి వస్తుంది. ఇదే ఎక్సైజ్ పాలసీకి సంబంధించి మనీష్ సిసోడియా సుమారు ఏడాది కాలం నుంచి ఆయన జైల్లో ఉన్నారు. ఇదే కేసుకు సంబంధించి రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్‌ను ఇడి అక్టోబర్ 2023లో అరెస్టు చేసి జైలుకు పంపించింది. ఇక పార్టీలో ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ కానీ ప్రస్తుతం ఆప్ పార్టీలో లేరు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని చెప్పి వారిని పార్టీ నుంచి బహిష్కరించారు. ప్రస్తుతం కుమార్ విశ్వాస్‌ను తీసుకుంటే కేజ్రీవాల్‌ను ఆయన తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం పార్టీలో సీనియర్లు లేనందు వల్ల కేజ్రీవాల్ గైర్హాజరీలో పార్టీని ముందుండి నడపించేదెవరు అనే ప్రశ్నతలెత్తుతోంది. ఇక సిసోడియా విషయానికి వస్తే ఆయన అరెస్టు అయిన రెండు రోజుల తర్వాత డిప్యూటీ సిఎం పదవికి రాజీనామా చేశారు. ఎందుకంటే సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఆప్‌పార్టీకి చెందిన మరో మంత్రి సత్యేంద్ర జైన్‌ను తీసుకుంటే ఆయనను వేరే కేసు మనీలాండరింగ్ కేసులో మే 2022లో అరెస్టు చేయడంతో ఆయన అదే రోజు రాజీనామా చేశారు. ఇక గోపాల్ రాయ్ విషయానికి వస్తే ఆయన ఆప్‌పార్టీ ఢిల్లీ చీఫ్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం పరిస్థితులు చూస్తే కేజ్రీవాల్ తన వారసురాలిగా అతిషీని తీర్చిదిద్దారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే అతిషికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న టాక్‌వినిపిస్తోంది.

గురువారం రాత్రి కేజ్రీవాల్ అరెస్టు తర్వాత అతిషి, భరద్వాజలు ఇడి అరెస్టుకు నిరసనగా పెద్ద ఎత్తు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఆప్ నాయకులు మాత్రం కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడుపుతారని చెబుతున్నారు. ఫైల్స్‌ను జైలుకే తీసుకువెళ్తామంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారా లేదా అనేది పక్కనపెడితే.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కీలక నిర్ణయాలు ఎవరూ తీసుకోవాలనేది అసలు ప్రశ్న. ఇప్పటి వరకు ఆప్ పార్టీలో వన్‌మెన్ షో నడిచింది. గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీలో అరవింద్ కేజ్రీవాల్ మాటే చెల్లుబాటు అయింది. పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకోవడానికి తొమ్మిది మంది సభ్యులతో రాజకీయ వ్యవహారాల కమిటీ పిఎసి ఉంది. తొమ్మిది మందిలో సిసోడియా, సింగ్‌లు జైల్లో ఉన్నారు. ప్రస్తుతం కేజ్రీవాల్ ఇడి కస్టడీలో ఉన్నారు. మిగిలిన వారు అతిషి, రాఘవ్‌చద్దా, దుర్గేష్ పాఠక్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, రాఖి బిర్లా, పంకజ్ గుప్తా, ఎన్‌డీ గుప్తాలు మాత్రం ప్రస్తుతం పిఎసిలో సభ్యులుగా ఉన్నారు. ఆప్ నేషనల్ సెక్రటరీ సందీప్ పాథక్ విషయానికి వస్తే ఆయన పార్టీని ఇతర రాష్ట్రాల్లో ఎలా విస్తరించాలో వ్యూహ రచన చేస్తుంటారు. మొత్తానికి చూస్తే ఆప్ పార్టీలో నాయకులు ఉన్నా వారికి ఇచ్చిన బాధ్యతలు నేరవేర్చడంలో బిజీబిజీగా ఉన్నారు. అయితే పార్టీని కేజ్రీవాల్ మాదిరిగా ముందుండి నడిపించే నాయకుడు లేకుండా పోయారు. అయితే పార్టీ నాయకులు మాత్రం ఇప్పటి నుంచే కలవరపడాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అందరం సమిష్టిగా కలిసి పార్టీని నడుపుతామని చెబుతున్నారు. తమ నాయకుడు జైల్లో ఉన్నా ఆయన మాతోనే ఉంటారు. ఆయనే పార్టీని నడుపుతారు అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఢిల్లీ మంత్రి ఒకరు చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని ఎవరూ ముందుండి నడిపిస్తారో వేచి చూడాల్సిందే.

## ఉపాధి హామీలో అవినీతి జలగల....

# దొరికినంత దోచేయ్ చేతులెత్తేయ్



- పనులు చేయకుండానే బోగస్ మస్టర్లతో లక్షలు స్వాహా
- అక్రమార్కులు అధికారులు వాటాలు పంచుకున్న వైనం
- పథకం అమలు తీరుపై కొరవడిన పర్యవేక్షణ
- ఉపాధి హామీలో గోల్‌మాల్ నయా దందాలు
- కూలీల నుంచి పైసా వసూల్
- హాజరు లెక్కలలో భారీగా అవకతవకలు
- ఉపాధి హామీ పైసల్ బుక్కు డే
- అధికారుల అవినీతి లీలలు
- వీళ్ల చేతివాటం మాములుగా లేదుగా..!
- ఉపాధి పనికి రాకున్నా హాజరు
- గవర్నమెంట్ ఉద్యోగైన చనిపోయిన వాళ్ళయినా మస్టర్
- ప్రైవేటు ఉద్యోగైన ముసలి పండు ముసలోలైన
- గ్రామ జనాభా ఎంత ఉంటే అంత హాజరు ఫ్రీ ఫ్రీ
- అధికారులతో మాట్లాడుకుంటే చాలు
- ఉపాది హామీ పనికి వెళ్లకుండా మాస్టర్లు
- అధికారుల కమిషన్ ఇస్తే చాలు
- అధికారులను సంతోషపరిస్తే నిత్యం హాజరు
- ఖాతాల్లో డబ్బులు పడినట్లే..
- జిల్లా అధికారులకు తెలిసే జరుగుతుందా..?
- మదనాపురం అధికారులకు డబుల్ జీతలు
- జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ మౌనంపై అనుమానాలు
- డబ్బులను రికవరి చెయ్యాలంటూ ఆరోపణలు
- మండల ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు




### తీన్మార్ న్యూస్ ప్రత్యేక కథనం.....పూర్తి వివరాలతో మీ ముందుకు



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30(తీన్మార్ న్యూస్): నిరుపేద కూలీలకు ఉపాధిని కల్పించి వలసలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) అవినీతి కంపుతో అభాసుపాలవుతోంది. కొందరు అవినీతిపరులకు ఈ పథకం మంచి ఆదాయ మార్గంగా మారింది. దొరికినంత దోచుకోవడం, ఆపై చేతులెత్తేయడం అలవాటుగానే మారింది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి జిల్లాలో కోట్ల రూపాయల పనులను చేపట్టి ఎంతో మంది కూలీలకు ఉపాధిని కల్పించారు. ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పథకం అమలుపై సరైన పర్యవేక్షణ లేకుండా పోయింది. దీంతో రెచ్చిపోతున్న అవినీతిపరులు అడ్డగోలు సంపాదనకు ఎగబడుతున్నారు. అధికారుల అవినీతి లీలలు మామూలుగా లేదంటున్నారు మండల ప్రజలు వనపర్తి జిల్లా మదనాపురం మండలం ఆజ్జకొల్లు పంచాయతీ గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ అధికారుల చేతివాటం సర్కారీ ఉద్యోగైన, ప్రైవేటు ఉద్యోగైన, ముసలి పండు ముసల్లోనైనా, ఊరిలో ఉన్న లేకున్నా, చనిపోయిన బతికిన గ్రామంలో ఎంతమంది అయినా సరే సగం కమిషన్ ఇస్తే చాలు ఉపాధి హామీ పనులకు వెళ్లకుండా సరే డబ్బులు అకౌంట్ లో పడతాయని, కొందరు అధికారులు స్వాహా చేస్తున్నారని గ్రామస్తులు కోరుతున్నారు. ఉపాధి కూలీలకు అన్యాయం జరిగిందని అండిగిన వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ గ్రామాలలో నకిలీ జాబ్‌కార్డులు తయారు చేసి పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పథకంలో ప్రయోజనాన్ని పొందుతున్నారని ఆరోపణలు అందులో పనికి వచ్చేవారి సంఖ్య సగమైతే పనికి రాకుండానే హాజరు వేయించుకునేవారు సగం ఉపాధి పనికి రాకున్నాసరే కాస్త పలుకుబడి ఉంటే చాలు మీరు పనికి రాకున్నా హాజరు వేయాలంటే ఒక్కసారి పంచాయతీ అధికారులను కలిసి అతడిని సంతోషపరిస్తే చాలు వారి హాజరు నిత్యం పడుతూనే ఉంటుందని అంటున్నారు. అందరిలాగే పనికి వచ్చినవారితోపాటు రానివారి ఖాతాల్లో సైతం డబ్బులు పడుతున్నాయి. ఇదేమిటని ఎవరైనా నిలదీస్తే అధికారులు తనదైన శైలిలో కూలీలను బెదిరిస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో చేసిన పనికి కూలీల సంఖ్యకు పొంతనలేకుండా పోయింది.ఈ విషయమై స్పందించాల్సిన వనపర్తి జిల్లా ఉన్నతాధికారులు మౌనంగా ఉండటం పలు అనుమానాలకు, ఆరోపణలకు తావిస్తున్నదని గ్రామస్తులు ప్రజల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ అవకతవకల సమస్య పై గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో కు ఆజ్జకొల్లు గ్రామస్తులు ఉపాధి హామీ అవినీతిపై ఎంపీడీవో నాగేంద్రం వినతి పత్రం సమర్పించారు. విచారణ చేపడుతున్నట్టు తెలిపారని, ఈ వ్యవహారం అధికారుల కనుసన్నలలోనే జరుగుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. పనికి వెళ్లకుండా మాస్టర్లు వేసి తీసుకున్న డబ్బులను రికవరికి చెయ్యాలంటూ ప్రజా సంఘాలు మేధావులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టరు స్పందించి ఉపాధి హామీలో చేసిన పనులు, బిల్లుల చేతివాట చెల్లింపుపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### - దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి వినతిపత్రం



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30(తీన్మార్ న్యూస్): వడ్డెర కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి వడ్డెర సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల రూపాయల నిధి కేటాయించాలని, వృత్తి రీత్యా ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షల ఇన్సూరెన్సూ వర్తింపచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలన్నారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తికావొస్తున్నా అత్యాధునిక టెక్నాలజీ, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నటువంటి, వడ్డెర బతుకులు మారాలంటే వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అంతేకాకుండా ఎన్నో కులాలు అభివృద్ధిపరంగా, రాజకీయంగా, వ్యాపారపరంగా ఎంతో ముందుకు వెళుతున్నాయని, అత్యంత వెనుకబడిన కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నటువంటి, వడ్డెర కులం రాజకీయంగా గాని, ఉద్యోగ పరంగా గాని, వ్యాపార పరంగా గాని ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె కృష్ణ, వడ్డె శాంతన్న, వడ్డె శేఖర్, వడ్డె రాజు, వడ్డె బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**– ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి వినతి పత్రం అందచేసిన వడ్డెర సంఘం నాయకులు**



యాచారం, మార్చి 30(తీన్మార్ న్యూస్): తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం నాయకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండల కేంద్రం లో శనివారం రోజు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దండుగుల వెంకటరమణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించి, ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని మర్చిపోవడంపై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యే,మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు. పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కి వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలు సార్లు వినతి పత్రాలు అందజేసిన అనేక మార్లు కలెక్టర్ ఆఫీసులు అసెంబ్లీ ముట్టడి చేసినారు. అయినా ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు. ఏదేమైనప్పటికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. లేనియెడల రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కులాస్తులంతా నామినేషన్ వేయడానికి సిద్ధమవుతామని మీడియాకు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మట్లాడుతు వడ్డెర కులస్థులకి కార్పొరేషన్ సమస్యకై ప్రభుత్వ దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించె విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, యాచారం మండలం బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గండికోట రాజు, అబ్దుల్లాపూర్ మెట్టు మండల అధ్యక్షుడు విడగొట్టి సురేష్, యాచారం మండల నాయకులు ఉపాధ్యక్షులు దేరంగుల శ్రీనివాస్, వరికుప్పల శ్రీనివాస్, దేరంగుల పాండు, రాఘవేందర్, పెద్దలు యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న వెలుగు దీపాలు



ఆత్మకూర్, మార్చి 30(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో పలు కాలనీలో విద్యుత్ స్తంభాలకు పట్టపగలు కూడా విద్యుత్ లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు తెలిపారు. కాబట్టి మున్సిపల్ అధికార యంత్రాంగం స్పందించి ఇట్టి విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**– వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**– ముఖ్య అతిధులుగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**
**– గోవింద నామస్మరణతో మార్మోగిన వెంకటేశ్వరనగర్**



యాచారం, మార్చి 30(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ పట్టణం గోడుకొండ్ల వెంకటేశ్వర నగర్ మాల్ లో కొండ పై నెలకొన్న అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు నిర్వహించిన రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర గల వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారిని భక్తులు, పట్టణ ప్రముఖులు ఉదయం నుండే దర్శించుకున్నారు. అలాగే రథంపై కొలువుదీరిన ఉత్సవ విగ్రహాలను కూడా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆధ్యాత్మిక వాతావరణం లో అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తూ, బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమంను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ పాలకమండలికి అభినందనలు తెలిపారు. అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ పూరే లక్ష్మణ్ శ్రీదేవి మాట్లాడుతు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని, ఇట్టి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టవలసిన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా రథోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండ సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, మాజి సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పీటీసీ



మాస మంజుల భాస్కర్, నాయకులు కొప్పుల అశోక్, ధర్మకర్తలు మద్దెల కృష్ణ గౌడ్, గడ్డం ఆంజనేయులు, కొడిదూటి జంగయ్య, చేపూరి నారాయణ చారి, మల్లోజు గోపీ, వేణుగోపాలస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్, విశ్రాంత ఉపాధ్యాయుడు వంగూరు శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సన్మాన సభను విజయవంతం చేయాలి



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగే వడ్డెర కులస్తుల సన్మాన సభను విజయవంతం చేయాలని వడ్డేర దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షులు వడ్డే కృష్ణ కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జెరిపెటి జైపాల్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు పెద్ద ఎత్తున సన్మానం జరుగుతుందని, వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ మండల నియోజకవర్గ వడ్డెర కులస్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నారు.

# పదవి విరమణ సన్మాన మహోత్సవం



ఆత్మకూర్, మార్చి 30(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెబ్బేరు మండల కేంద్రంలోని స్థానిక ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో గత 34 సంవత్సరాలుగా సేవలు అందించిన లక్ష్మయ్య శనివారం రోజు పదవి విరమణ చేసుకున్న సందర్భంగా ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మయ్య దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ పరమేష్, ఉమ్మడి మండల గౌడ సంఘం అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.టి.డి శ్రీనివాసులు, జంగం వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

**– వనం రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**




ఆలేరు, మార్చి 30(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల 35వ మహాసభలు ఆలేరు పట్టణంలోని విఅర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు హాజరయి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత బిజెపి సర్కార్ నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చి దేశ విద్యార్థుల మేదస్సును కార్పోరేట్లకు తాకట్టు పెట్టే ప్రయత్నం సరైనది కాదన్నారు. ఈ విద్యా విధానం వల్ల విద్యార్థులలో మతతత్వ భావజాలాన్ని నింపటానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. విద్యాసంస్థలలో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి తరగతి గది నుండి కలుషితం చేయటానికి విద్యా విధానం ధోపడుతుందన్నారు. పేద విద్యార్థులను దేశ అభివృద్ధిలో వారి మేధస్సును భాగస్వామ్యం చేయాల్సిన ప్రభుత్వాలే విద్యార్థుల ఐక్యతను దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని అన్నారు. విద్యా విధానం రాజ్యాంగ లక్ష్యాలను చేరే విధంగా విద్యా విధానాన్ని ఏర్పాటు చేయకుండా వారి ఇష్టానుసారంగా విద్యా విధానాన్ని అమలు చేయడం సరైన కాదు అని అన్నారు. ఈ మహాసభలో వివిధ గ్రామాలకు కళాశాలకు సంబంధించిన విద్యార్థులు ప్రతినిధులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాసుల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చెన్న రాజేష్ ఎస్ఎఫ్ఐ సభ్యులు కంతి విక్రమ్, సాయిని కళ్యాణ్, గందమళ్ళ భువన్, కాముని ప్రణయ్, పుట్టల ప్రదీప్, పుట్టల శ్రీరామ్, కూళ్ళ సాయి చరణ్, అజయ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రాల ఆవిష్కరణ





యాదగిరిగుట్ట, మార్చి 30(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్టలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రాలు శనివారం అవిస్కరిచారు. జాతీయ మాల మహనాడు కార్యదర్శి మన్నే రాములు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ గుఱ్ఱం నర్సింహులు, జిల్లా ఉపధ్యక్షుడు దార్ల దుర్గయ్య, తుర్కపల్లి మండల ఎంపీటీసీ గ్గిద్దే కరుణాకర్, జిల్లా మండల మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు. తుర్కపల్లి మండల అధ్యక్షుడు బండారి మండల నాయకులు బండారి యాదగిరి కోశాధికారి వెంకటస్వామి, రాజపేట మండల అధ్యక్షుడు మన్నే యాదగిరి, బచ్చలి సత్యం, యాదాద్రి జిల్లా నాయకుల పెరుమాళ్ళ క్రిష్ణయ్య, పి.మహేష్, ఈసం జమాల్ మంత్రి నరసింహులు 17 మండలాల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల కార్యదర్శిలు జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. రెండో తారీకు జోగులాంబ గద్వాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రక్షణ యాత్ర అందరు విజయవంతం చేయాలని కోరారు. జై భీమ్ జై మాల జై జై మా అంటూ నినాదాలు చేశారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన




ఆత్మకూర్, మార్చి 30(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, అమరచింత మండల కేంద్రంలో శనివారం రోజు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి సిరాజు, పంచాయతీ కార్మికుల వెంకటన్న, సీను అంజి, నర్సింహులు, కురుమన్న, నాగన్న, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను రక్షించాలి

**– జింక మృతికి అధికారులే బాధ్యత వహించాలి**
**– కొడారి వెంకటేష్. సామాజిక కార్యకర్త**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 30(తీన్మార్ న్యూస్): కేంద్రంలోని అభయారణ్యం లో శనివారం వీధి కుక్కలు జింక పై దాడి చేసి చంపి తిన్న సంఘటన చాలా బాధాకరమైన సంఘటన అని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి నృసింహ అభయారణ్యం పేరుతో లక్షల రూపాయలు ఖర్చుచేసి వన్యమృగ సంరక్షణ కేంద్రంను రాయగిరి సమీపంలో ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. అధికారుల పర్యవేక్షణ, సెంట్రీ కాపలాతో వన్య ప్రాణులకు





నిరంతరం రక్షణ కల్పించాలి. కానీ గత కొంత కాలంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా వన్య ప్రాణులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. సెంట్రీ ల నిర్లక్ష్యం కారణంగానే ఊర కుక్కలు అభయారణ్యం లోకి ప్రవేశించి జింక ను వేటాడాయని ఆయన ఆరోపించారు. సెంట్రీ డ్యూటీ చేసే వారు అభయారణ్యం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ను నిరంతరం పరిశీలించాలని, బయటి జంతువులు లోనికి రాకుండా, లోపటి జంతువులు బయటకు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. వేసవిలో వన్య ప్రాణులకు నీటి వసతి, నీడ వసతి, ఫెన్సింగ్ లాంటి సమస్యలు లేకుండా అధికారులు చూడాలని ఆయన డిమాండ్ చేశారు. వన్య ప్రాణి జింక మృతికి కారణమైన వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.

# వృధాగా రోడ్డుపై మిషన్ భగీరథ నీరు



ఆత్మకూర్, మార్చి 30(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీ భాగ్యనగర్ కాలనీలో కుమ్మరి సంజీవ ఇంటిదగ్గర రోడ్డు ప్రక్కన గత నెల రోజులుగా వృధాగా పారుతున్న మిషన్ భగీరథ నీళు పట్టించుకునే నాధుడే లేడు ఎండాకాలం దృష్ట్యా నీరు లేక ప్రజలు అల్లాడుతుంటే మున్సిపల్ కౌన్సిలర్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే అధికార యంత్రంగా స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే గారి చిత్రపటం గీసి అభిమానం చాటుకున్న విద్యార్థిని



**– పెన్సిల్ తో ఎమ్మెల్యే శ్రీ వాకిటి, శ్రీహరి చిత్రపటం చిత్రీకరించిన ప్రవళిక**

**– అమరచింత విద్యార్థిని చిత్రకళను అభినందించిన ఎమ్మెల్యే**

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 30(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం లోని అమరచింత మునిసిపాలిటీకి చెందిన నామాల రవి కుమార్తె నామాల ప్రవళిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి పై అభిమానంతో విద్యార్థిని ప్రవళిక పెన్సిల్ తో ఎమ్మెల్యే చిత్రపటాన్ని అత్యద్భుతముగా చిత్రీకరించింది. తాను గీసిన ఈ చిత్రపటాన్ని గౌరవ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి విద్యార్థిని ప్రవళిక బహూకరించింది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రవళిక ప్రతిభను మెచ్చుకుంటూ ఎమ్మెల్యే అభినందించారు.

# శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ బ్రంహొత్సవాలు

**– పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్**

దేవరకొండ, మార్చి 30(తీన్మార్ న్యూస్): చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల వెంకటేశ్వర నగర్ (మాల్) లో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ బ్రంహొత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆ స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సంజీవ రెడ్డి, జాల నరసింహా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణ్, అంగిరేకుల గోవర్ధన్, ఆలయ కమిటీ ఛైర్మన్ వూరే లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాన్, వైస్ ఎంపీపీ యాదిగౌడ్, వద్య దేవేందర్, తిరందాసు కృష్ణయ్య,



జాను యాదవ్, గుండ్లపల్లి నరసింహారెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, వెంకటేశ్వర రావు, కిన్నెర హరికృష్ణ, జటావత్ హరి, శేఖర్ గౌడ్, శ్రీశైలం, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ఎంపీపీ గా నాగటి ఉపేందర్



రామన్నపేట, మార్చి 30(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) గా నీర్నేముల సిపిఎం ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీపీగా ఉన్న కన్నెబోయిన జ్యోతి బలరాం అనివార్య కారణాలవల్ల రాజీనామా పెట్టడంతో ఎంపీపీ పదవికి ఖాళీ ఏర్పడింది. దీంతో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ ఇంచార్జ్ ఎంపీపీగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి తోడ్పడతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# డీఎంహెచ్‌వో తీరుతోనే 'దగా'ఖానాలు..!

**– కాసుల కక్కుర్తితో ప్రయివేటు ఆస్పత్రులపై పర్యవేక్షణా లోపం**

**– అమలుకాని క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2010**

**– అవుట్‌వార్డుతో సంబంధం లేకుండానే అనుమతులు**

**– నాలుగైదేండ్లుగా పెండింగ్‌లో లేకుండా హాస్పిటల్స్‌కు పర్మిషన్**

**– సౌకర్యాలు చూడకుండానే క్రమబద్ధీకరణ, రెన్యూవల్**

**– ఇతర శాఖలకు ఫిర్యాదులంది.. స్పందిస్తేనే డీఎంహెచ్‌వో తనిఖీలు**

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో ప్రయివేటు ఆస్పత్రుల నిర్వహణ అస్తవ్యస్తంగా



మారింది. అనుమతులు లేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ముఖ్యంగా జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) ఏకపక్షంగా వ్యవహరిస్తుండటంతో శాఖలోని ఏ ఒక్క అధికారి ఆమెకు ఎదురు చెప్పే పరిస్థితి లేదు. ది క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010 నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రయివేటు ఆస్పత్రులకు అనుమతులివ్వాల్సి ఉండగా.. కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా జిల్లాలో ఆస్పత్రులకు అనుమతులిస్తుండటంతోనే ప్రయివేటు వైద్యం గాడితప్పుతోందనే ఆరోపణలు ఉన్నాయి. డాక్టర్లు కూడా లేకుండా నడిచే ఆస్పత్రులు బయటపడుతున్నాయి. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడో.. లేక ఇతరశాఖల అధికారులకు ఫిర్యాదులు అందినప్పుడో డీఎంహెచ్‌వో స్పందిస్తున్నారు తప్ప రెగ్యులర్ తనిఖీలు ఉండటం లేదు. ఒకవేళ రైడింగ్ చేసినా కుమ్మక్కైన కొన్ని ఆస్పత్రుల జోలికి వెళ్లట్లేదు. అడ్డగోలు అనుమతులు.. తాజాగా గురువారం రాత్రి రైడింగ్ చేసి సీజ్ చేసిన సుగుణ హాస్పిటల్ అనుమతుల విషయంలోనూ డీఎంహెచ్‌వో మాలతి చేతివాటం చూపారనే ఆరోపణలున్నాయి. అందుకే ఆమె ఇంటికి వెళ్లే దారిలోనే ఉన్నా ఈ హాస్పిటల్ వైపు ఏనాడూ కన్నెత్తి చూడలేదని అంటున్నారు. గురువారం రాత్రి హాస్పిటల్‌లో 18 వారాలు, రెండు వారాలు నిండిన ఇద్దరు గర్భిణులకు అబార్షన్ చేసేందుకు సిద్ధమవుతుండగా పక్కా సమాచారంతో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ ఐపీఎస్ మౌనికతో కలిసి అనివార్యంగా డీఎంహెచ్‌వో రైడ్ చేశారు. రెడ్‌హ్యాం డెడ్‌గా హాస్పిటల్ నిర్వాహకులను పట్టుకున్నారు. హాస్పిటల్ నిర్వాహకుల వద్ద నెలలు నిండని 50 మంది మహిళల కేసు షీట్లు లభించటం వైద్యారోగ్యశాఖ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. అబార్షన్ చేయించుకునే మహిళల వివరాలు ఐపీ, ఓపీలో నమోదు చేయలేదు. ప్రతి కేస్ షీట్‌కు కోడ్‌లు వేసి ఉన్నాయి. కోదాడ, హైదరాబాద్, కరీంనగర్, మహబూ బాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట తదితర జిల్లాల నుంచి మహిళలు వచ్చి ఖమ్మంలో అబార్షన్ చేయించుకుంటు న్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాలతి గత నాలుగేండ్లుగా పాల్పడుతున్న అవినీతి వ్యవహారాలపై పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ టీఎస్ ఖమ్మం జిల్లా కమిటీ అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్‌కు ఫిర్యాదు చేసింది. 'నవతెలంగాణ' దినపత్రికలో వైద్యారోగ్య శాఖలో చోటుచేసుకుంటున్న అవకతవకలపై కొన్ని రోజులుగా కథనాలు వస్తున్నాయి. డీఎంహెచ్‌వో మాలతి సెలవుల నుంచి వచ్చిన రెండో రోజు ఈనెల 20వ తేదీన ప్రయివేటు హాస్పిటల్ అనుమతులు వివరాలు ఇవ్వాల్సిందిగా 'నవతెలంగాణ' దరఖాస్తు చేసింది. ఆ తర్వాత కూడా డీఎంహెచ్‌వో తీరుపై వరుస కథనాలు వస్తుండటంతో సమాచారానికి ముందు కొంత హడావుడి మొదలు పెట్టారు. ఇతర ప్రభుత్వశాఖల అధికారులకు నేరుగా ఫిర్యాదులందడంతో వారు స్పందించడంతో అనివార్యంగా వైద్యఆరోగ్యశాఖ అధికారి కదలాల్సి వచ్చింది. రెండు రోజులు రైడ్ చేసి నాలుగు హాస్పిటల్స్‌ను సీజ్ చేశారు. శుభ్రత లేదు, సరిపడా సిబ్బంది లేరనే కారణంతో తులసి డెంటల్ హాస్పిటల్‌ను సీజ్ చేశారు. అనమతి లేకుండా అనేక ఏండ్లుగా నిర్వహిస్తున్న పాజిటివ్ హౌమియోపతిని మూసివేశారు. గడువు తీరిన మెడిసిన్స్, హెవీ డ్రగ్స్ వినియోగిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఆదర్శ హాస్పిటల్‌ను సీజ్ చేశారు.

# రికార్డుస్థాయిలో విద్యుత్తు వినియోగం..

## మండే ఎండలతో పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్: మండేఎండలతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు వినియోగం రికార్డుస్థాయిలో పెరుగుతున్నది. మే నెలలో నమోదయ్యే రికార్డుస్థాయి వాడకం మార్చి నెలలోనే నమోదవడం గమనార్హం.

శుక్రవారం ఒక్కరోజే రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్తు డిమాండ్ 289.697 మిలియన్ యూనిట్లకు చేరింది. నిరుడు మార్చి చివరి వారంలో నమోదైన రికార్డు ఈ ఏడు మార్చి మొదటి వారంలోనే బద్దలైంది. నిరుడు మార్చి 30న రాష్ట్రంలో 15,497 మెగావాట్లు ఉండగా, ఈ ఏడాది మార్చి 8వ తేదీనే 15,623 మెగావాట్లతో ఆ రికార్డునే అధిగమించింది. ఈ ఏడాది మార్చి 14న 308.54 మిలియన్ యూనిట్లతో అత్యధిక విద్యుత్తు వినియోగం నమోదైంది. ఎండలు మండుతుండటం, వరుసగా సెలవుల కారణంగా అంతా ఇంటిపట్టునే ఉండటంతో పట్టణ ప్రాంతాల్లో వినియోగం అమాంతం పెరుగుతున్నది. గ్రేటర్ హైదరాబాద్‌లోనే 15 శాతం డొమెస్టిక్ విద్యుత్తు వినియోగం పెరిగింది. గ్రేటర్‌లో వినియోగదారుల సంఖ్య పెరుగుదలతో విద్యుత్తు డిమాండ్ మరింతగా పెరిగింది.

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికీ విద్యుత్తు డిమాండ్ సైతం పెరిగింది. చెరువుల, వాగులు ఎండిపోయాయి. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులంతా బోర్లు, బావుల మీదున్న విద్యుత్తు మోటర్లపై ఆధారపడుతున్నారు. దీంతో వ్యవసాయానికి సరఫరా అవుతున్న విద్యుత్తు 2-5 శాతం పెరిగింది. దీంతో రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాపై డేంజర్‌బెల్స్ మోగుతున్నాయి. ఎండలు మరింతగా పెరిగితే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు అందుతుందా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విద్యుత్తు డిమాండ్, సరఫరా తీరుపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.




దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్తు వినియోగం రికార్డులనే తిరగరాస్తున్నది. నిరుడు మే 19న 79.33 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగంతో రికార్డు నమోదైంది. గత గురువారం ఒక్క గ్రేటర్‌లోనే 79.48 మిలియన్ యూనిట్ల రికార్డుస్థాయి విద్యుత్తు వినియోగం నమోదు కావడం గమనార్హం. నిరుడు మార్చిలో గ్రేటర్ అత్యధిక విద్యుత్తు వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు మాత్రమే. మార్చి నెల సరాసరి విద్యుత్తు వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు. ఈ ఏడాది మార్చి వరకు సరాసరి విద్యుత్తు వినియోగం 70.96 మిలియన్ యూనిట్లకు చేరనున్నది. దీంతో దాదాపు 22.7 శాతం పెరుగుదల నమోదైంది. 15 జిల్లాలతో కూడిన టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో పరిశీలిస్తే 2023 మార్చి 3న 188.60 మిలియన్ యూనిట్లు వినియోగం కాగా, ఈ ఏడాది మార్చి 13న గరిష్ఠగా 202.45 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను గట్టెక్కించాలి

**– బకాయిలను వెంటనే చెల్లించాలి : సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ బండి సంజయ్ లేఖ**

హైదరాబాద్: సిరిసిల్ల వస్త్రపరిశ్రమను సంక్షోభం నుంచి గట్టెక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కోరారు. శుక్రవారం ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. "సిరిసిల్లలో నాలుగు నెలలుగా యజమానులు, నేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి మీకు తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన రూ.270 కోట్లను ఇంతవరకు చెల్లించలేదు. కొత్త ఆర్డర్లు ఇవ్వట్లేదు. దీంతో యజమానులు పరిశ్రమను బంద్ పెట్టారు. ఫలితంగా వస్త్ర పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి పనిచేస్తున్న దాదాపు 20 వేల మంది పవర్ లూమ్, అనుబంధ రంగాల(వార్పిన్, సైజింగ్, డైయింగ్..)కార్మికులు పస్తులుంటున్నారు. బకాయిలు చెల్లించి కొత్త ఆర్డర్లతో వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని ఆసాములు, కార్మికులు 27 రోజులుగా సమ్మె చేస్తున్నారు. అయినా, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం బాధాకరం. వారి డిమాండ్లు న్యాయమైనవే. వెంటనే మీరు స్పందించి సమ్మె విరమింపజేయడంతోపాటు బకాయిలను వెంటనే విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు. పవర్‌లూమ్ కారా?నాలకు 24 ఏండ్ల నుంచి 50 శాతం సబ్సిడీతో అందిస్తున్న విద్యుత్‌ను ఇప్పుడు



నిలిపివేయడంతో రెట్టింపు బిల్లులు వస్తున్నాయని వాపోయారు. ఆసాములు ఆ బిల్లులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో కోట్లాది రూపాయల విద్యుత్ బకాయిలు పేరుకుపోయిన విషయాన్ని గుర్తుచేశారు. తక్షణమే విద్యుత్ బకాయిలను మాఫీ చేయాలనీ, సబ్సిడీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కార్మికులకు ఇవ్వాల్సిన 10 శాతం యార్న్ సబ్సిడీని వెంటనే అందించాలనీ, నేత కార్మికుడిని ఆసామి చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన 'వర్కర్ టు ఓనర్' పథకం అర్ధాంతరంగా నిలిచిపోయిందనీ, ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు.

# విపక్షాల బలహీనతే మోదీ బలం

**అన్ని పార్టీలకూ ఎలక్టోరల్ బాండ్లు**

**ఈ అంశం ఎన్నికలపై పెద్దగా ప్రభావం చూపదు: సీనియర్ జర్నలిస్టు సుతాను గురు స్పష్టీకరణ**

ఖైరతాబాద్: దేశంలో ప్రతిపక్షాలన్నీ బలహీనంగా ఉన్నాయని, ఇదే ప్రధాని నరేంద్రమోదీకి బలంగా మారిందని సీనియర్ జర్నలిస్టు, సీ-ఓటర్స్ రిసెర్చ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుతాను గురు అన్నారు. 'ఇండియా టు భారత్' పేరుతో 90 రోజులపాటు చేస్తున్న దేశ యాత్రలో భాగంగా ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా నియో సైన్స్ హబ్, సైన్స్‌అండ్ టెక్నాలజీ మాసపత్రిక, స్మార్ట్ ల్యాబ్ టెక్ సంస్థలు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన చర్చాగోష్టిలో ఆయన పాల్గొని.. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజల మనోగతం తదితర అంశాలపై చర్చించారు. భారత తొలి ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ నుంచి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హయాం వరకు పరిపాలన ఒక శకంలా కొనసాగిందని, ఆ తర్వాత 2014 వరకు దేశాన్ని పాలించిన ప్రధానులు అంతగా ప్రభావాన్ని చూపలేకపోయారని పేర్కొన్నారు. మోదీ హయాంలో దేశం కొంత అభివృద్ధి చెందినప్పటికీ సామాన్య ప్రజల స్థితిగతులు ఏమాత్రం మారలేదని, ముఖ్యంగా నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు కొరవడటం లాంటి సమస్యల వల్ల ఇప్పటికీ ఎన్నో కోట్ల మంది దుర్భర జీవనాన్ని సాగిస్తున్నారని తెలిపారు. ఎలక్టోరల్ బాండ్లను దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు పొందాయని పేర్కొంటూ..

ఈ అంశం ఎన్నికల్లో పెద్దగా ప్రభావాన్ని చూపబోదని అభిప్రాయపడ్డారు. అవినీతికి ఏ పార్టీ అతీతం కాదన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలకంటే ఎంతో కొంత నయమనుకొని బీజేపీకే




ఓట్లు వేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని, వారి సమస్యలను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పారు. దక్షిణాది, ఉత్తరాది ఓటర్లకు అనేక వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన పేర్కొంటూ.. పాలకులు తమ కనీస అవసరాలు తీర్చితే చాలని భావించే ఉత్తరాది ఓటర్ల కంటే దక్షిణాది ఓటర్లు భిన్నంగా ఆలోచించడంతోపాటు మాతృభాషలు, సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో విలువ ఇస్తారని వివరించారు. అందుకే దక్షిణాదిలో జాతీయ పార్టీలు పాగా వేయలేకపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం ఇక్కడ అంతగా ప్రభావం చూపలేకపోతున్నాయని అన్నారు. దేశంలోని సామన్య ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను తెలుసుకుని వారి ఆకాంక్షలను అర్థం చేసువాలన్న లక్ష్యంతోనే 'ఇండియా టు భారత్' యాత్రను చేపట్టినట్టు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, రచయిత రాకా సుధాకర్, నియో సైన్స్ హబ్ మాసపత్రిక మేనిజింగ్ డైరెక్టర్, పబ్లిషర్ సత్యప్రసాద్ పీవీ, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సుబ్రహ్మణియన్ అయ్యర్ పాల్గొన్నారు.

# కుమ్మరికుంట్ల తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

దంతాలపల్లి : మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

తాగునీటి కోసం స్థానికులు ఖాళీబిందెలతో ఆందోళన చేసిన విషయమై శుక్రవారం 'నమస్తే తెలంగాణ' ప్రధాన సంచికలో 'తాగునీటికి యాతన' శీర్షికన ప్రచురితమైన కథనానికి మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డి, డీపీవో హరిప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనూష స్పందించి గ్రామంలో పర్యటించారు.



ఈ సందర్భంగా తాగునీటి సమస్యపై అధికారులు ఆరా తీయగా గతంలో మిషన్ భగీరథ నీరు బాగానే వచ్చేదని, ఇప్పుడు సరిగ్గా రావడం లేదని గ్రామస్థులు తెలిపారు. 20 రోజులుగా తమ ఏరియాకు చుక్కనీరు రావడం లేదని తెలుపగా వెంటనే మిషన్ భగీరథ నీటి విడుదల శాతాన్ని పెంచి తాగునీటి సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. తక్షణమే గ్రామంలో ఉన్న బోర్లకు మోటర్లను ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

# అచ్చంపేటలో భారీ కుంభకోణం.. ఆయుర్వేదం పేరిట రూ.50 కోట్లకు కుచ్చుటోపి?

అచ్చంపేట: గతంలో ధనవంతుల ఇళ్లలో దొంగతనాలు, దోపిడీలు జరిగేవి. అందినకాడికి దోచుకోని వెళ్లేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది. మాయమాటలే పెట్టుబడిగా ధనం ఉన్నవాడిని, లేనోడిని నిలువు దోపిడీ చేస్తున్నారు.

కళ్లెదుటే ఉంటూ ఉన్నదందా ఊడ్చుకోని పోతున్నారు. కోట్ల రూపాయలను మూటకట్టుకోని కంటికి కనిపించకుండా చెక్కేస్తున్నారు. తాజాగా ఇలాంటి 'నమ్మకం' దోపిడీ నాగర్ కర్నూల్ జిల్లాలో వెలుగుచూసింది. రూపాయ పెట్టుబడి పెడితే.. 100 రూపాయలు వస్తాయని మాయ మాటలతో నమ్మించి నట్టేటా ముంచాడో వ్యక్తి. స్థానికులను ఓ నలుగురిని జత చేసుకుని దాదాపు రూ.50 కోట్లతో ఉడాయించినట్టు ఫిర్యాదులు అందుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

**నల్లగొండ జిల్లా నుంచి భార్యతో వచ్చి..**

నల్లగొండ జిల్లాకు చెందిన నర్సిరెడ్డి తన భార్యతో కలిసి కొన్ని నెలల క్రితం అచ్చంపేట పట్టణానికి వచ్చాడు. అక్కడే ఉంటూ 'తన్విత ఆయుర్వేదిక్ నిలయం' ఏర్పాటు చేశాడు. అక్కడ మరో నలుగురిని జతచేసుకుని ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ విక్రయాలు చేస్తున్నాడు. వీటిపై ప్రజల్లో నమ్మకం వచ్చాక ఆయుర్వేదిక్ ఉత్పత్తుల వ్యాపార విస్తరణలో పెట్టుబడి పెడితే లక్షల్లో సంపాదించవచ్చని ప్రచారం చేశాడు. అచ్చంపేటతోపాటు సమీప ప్రాంతాల్లో వైద్య, శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి 'మీరు 10 రూపాయలు పెట్టుబడి పెట్టండి.. రూ.100 లాభం పొందండి' అంటూ ప్రజలను నమ్మించాడు. లక్ష రూపాయల పెట్టుబడి పెడితే రెండింతలు ఆదాయం వస్తుందని తనదైన శైలిలో వ్యాపారస్తులను సైతం నమ్మించి తన బుట్టలో వేసుకున్నాడు. ఇలా పట్టణ ప్రజల నుండి సుమారు రూ.16 కోట్లు రాబట్టుకొని పరారీ అయ్యాడు. అయితే తాము పెట్టిన పెట్టుబడి ఎంతకూ తిరిగి రాకపోవడం.. నర్సిరెడ్డి సైతం కనిపించకపోవడంతో మోసపోయామని




గ్రహించిన అచ్చంపేట ప్రజలు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు.

**ఇక్కడ సుమారు రూ.50 కోట్లు..**

నర్సిరెడ్డి దగ్గర చేరిన అచ్చంపేటకు చెందిన నలుగురు వ్యక్తుల ద్వారా రూ.16 కోట్లు పెట్టుబడులు పెట్టించినట్లు ప్రచారం జరుగుతుండగా.. 16 కాదు రూ.50 కోట్ల వరకు దోచుకోని ఉడాయించాడని వ్యాపారులు వాపోతున్నారు. అయితే నర్సిరెడ్డి చేతిలో కేవలం వ్యాపారస్తులే కాకుండా జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, ఇతర రంగాలకు చెందిన వారు ఉన్నట్లు తెలిసింది. ఆ వ్యక్తి కేవలం అచ్చంపేట నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఇలాగే మోసం చేసి దాదాపు వందల కోట్ల రూపాయల కొల్లగొట్టాడని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అతని కుటుంబ సభ్యులతోపాటు మరి కొంతమంది కలిసి ఈ భారీ ఘరానా మోసానికి తెరలేపినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై అచ్చంపేట ఎస్సై రాములును 'దిశ' ఫోన్ ద్వారా వివరణ కోరగా... ఓ ఆయుర్వేద ఉత్పత్తుల వ్యాపారం పేరుతో మోసపోయామని నలుగురు వ్యక్తులు ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమేనని చెప్పారు. దీనిపై కేసు నమోదు చేశామని, పోలీస్ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# 'సగటు'తో సతమతం

- గృహజ్యోతి పథకంలో బాలారిష్టాలు
- మీటర్ రీడింగ్ సకాలంలో తీయక అనర్హత
- 200 యూనిట్ల ఫ్రీ కరెంటు కోసం పాట్లు
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు



ఖమ్మం: గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రభుత్వం ఈనెల నుంచి అమలు చేస్తున్న 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంట్‌కు అర్హతున్నా నోచుకోలేకపోయిన వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. ఒక్కొక్కరికి ఒక్కో సమస్య ఉత్పన్నమవు తుండటంతో కరెంట్ ఆఫీసులు, పంచాయతీ, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈనెలతో బాలారిష్టాలను అధిగమించి వచ్చేనెల నుంచి అర్హులందరికీ సంపూర్ణంగా ఉచిత విద్యుత్ అమలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను సైతం నెలకొల్పింది. వారం రోజుల క్రితం ప్రారంభమైన ఈ కౌంటర్లకు వినియోగదారులు బారులు తీరుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులో లోపాల కారణంగా కొందరు అర్హత కోల్పోగా.. కొందరు దరఖాస్తు సమయంలో సరైన ఆధారాలను సమర్పించకపోవడం కూడా సమస్యగా మారింది. కొన్ని ఆన్‌లైన్ సమస్యలు కూడా వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో చాలా చోట్ల ఈ సమస్య ఉంది. కొంతమందికి జీరో బిల్లు వచ్చి మరికొందరికి రాకపోవడంతో అసంతృప్తిలో ఉన్నారు. దీనిపై ఒక్కొక్క చోట వేలల్లో దరఖాస్తులు అందుతున్నాయి.

**ఖమ్మం కార్పొరేషన్‌లోనే ఒక్కరోజే 5వేల దరఖాస్తులు..**

ప్రజాపాలన దరఖాస్తుల్లో లోపాలను సరిదిద్దేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లకు జనం భారీగా బారులు తీరుతున్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లో సోమవారం ఒక్కరోజే ఐదువేల మందికి పైగా దరఖాస్తులు సమర్పించారు. పది కౌంటర్ల ద్వారా వీటిని స్వీకరించారు. సిబ్బంది కార్యాలయానికి రాకముందు నుంచే బాధితులు బారులు తీరుతున్నారు. కార్పొరేషన్‌లో 1,00,736 దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఆన్‌లైన్ చేసినా జీరో కరెంట్ బిల్లు రాకపోవడంతో ఎక్కడ తప్పిదం జరిగిందో తెలియక వినియోగదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది. వేలాదిగా దరఖాస్తులు సమర్పిస్తుండటంతో సర్వర్ బిజీ వస్తోంది. జిల్లా వ్యాప్తంగా 4.27 లక్షల గృహ విద్యుత్ వినియోగదారులున్నారు. వీరిలో 3.85 లక్షల మంది 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగిస్తున్నట్టు ప్రజాపాలనలో దరఖాస్తు చేశారు. ఆధారాలను పరిశీలిస్తే 3.55 లక్షల మంది సరైన ఆధారాలు సమర్పించారు. వీరిలో 2.29 లక్షల మంది మాత్రమే జీరో బిల్లుకు అర్హులుగా అధికారులు గుర్తించారు.


**యావరేజ్ పేరుతో అనర్హత..**

మీటర్ రీడింగ్ సకాలంలో తీయకపోవడంతో యావరేజ్ (సగటు) ప్రాతిపదికన బిల్లు కౌంట్ చేస్తున్నారు. ఒక నెల 36 రోజులకు మరో నెల 27 లేదంటే 28 రోజులకు రీడింగ్ తీస్తున్నారు. సగటు నెలరోజులకు లెక్కిస్తుండటంతో యూనిట్లు 200కు పైగా చేరుతున్నాయి. దీనివల్ల 200 యూనిట్ల సమీపంలో22కి వచ్చిన వారి సగటు లెక్కించడంతో అర్హత కోల్పోతున్నారు.

# వేతనాల కోసం కాంట్రాక్టు కార్మికుల ధర్నా

పాల్వంచ: పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ దవాఖానలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు దవాఖాన ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఐదు నెలలుగా జీతాలు రాకపోవడంతో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పిందని మండిపడ్డారు. ఈ విషయంలో ముఖ్య మంత్రి చొరవ తీసుకొని ప్రతి నెలా వేతనాలు వచ్చేలా చూడాలని కోరారు. ఏప్రిల్ ఒకటో తేదీన వేతనాలు ఇవ్వకపోతే సమ్మెకు దిగుతా మని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దవాఖాన అధికారులకు నోటీసు అందజేశారు.

# భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్యం భేష్



ముంబై: భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్య పరిస్థితులు పటిష్టంగా ఉన్నాయని వాల్ స్ట్రీట్ బ్రోకరేజ్ సంస్థ- గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది. మార్చితో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2023-24) భారత్ కరెంట్ అకౌంట్ లోటు (క్యాడ్) ఒక శాతానికి (స్థూల దేశీయోత్పత్తి- జీడీపీ విలువల నిష్పత్తిలో) పరిమితం అయ్యే అవకాశాలు, దేశంలోకి భారీగా విదేశీ పెట్టుబడుల ప్రవాహం, తగిన విదేశీ మారకద్రవ్య నిల్వలు, తక్కువ స్థాయి రుణ భారం తమ అంచనాలకు కారణంగా పేర్కొంది. ఆయా అంశాల నేపథ్యంలో చెల్లింపుల సమతౌల్య మిగులు 39 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనావేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఐదుసార్లు అమెరికా ఫెడ్ ఫండ్ రేటును తగ్గించే అవకాశం ఉందని అంచనా. ఇది డాలర్ బలహీనతకు దారితీస్తుంది. దేశ విదేశీ సమతౌల్య పరిస్థితులకు ఇది మంచి పరిణామం (గోల్డిలాక్స్). పలు సానుకూల అంశాల నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరం భారత్ క్యాడ్ అంచనాను (ఒక దేశంలోకి నిర్దిష్ట కాలంలో వచ్చే విదేశీ మారకద్రవ్యం- దేశం నుంచి వెళ్లే విదేశీ మారకద్రవ్యం విలువల మధ్య నికర వ్యత్యాసం) క్రితం 1.3 శాతం నుంచి 1 శాతానికి తగ్గిస్తున్నాం. 2024-24 అంచనాలను 1.9 శాతం నుంచి 1.3 శాతానికి తగ్గిస్తున్నాం. 2024లో క్రూడ్ బ్యారల్ ఆయిల్ 90 డాలర్ల పైన ఉంటుందన్న తొలి అంచనాలను 81 డాలర్లకు తగ్గిస్తున్నాం. 2023 జనవరి-నవంబర్ కాలంలో చమురు దిగుమతుల విలువ 164 బిలియనడాలర్లు. 2022 ఇదే కాలంలో ఈ విలువ 189 బిలియన్ డాలరు. తాజా సమీక్షా కాలంలో క్రూడ్ ధరలు 18 శాతం తక్కువగా ఉండడం కారణం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సరళతర ద్రవ్య విధానానికి శ్రీకారం చుట్టినప్పుడు, భారత్‌లోకి బలమైన ఈక్విటీ పోర్ట్‌ఫోలియో ప్రవాహాలు జరుగుతాయి. జూన్ 2024 నుండి జేపీ మోర్గాన్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ ఇండెక్స్‌లో బాండ్‌లు చేర్చినుందున, బలమైన రుణ ప్రవాహాలకూ అవకాశం ఉంది. ప్రాంతీయ సప్లై చైన్ వైవిధ్యం నుండి ప్రయోజనం పొందడం కొనసాగుతుంది. దీనివల్ల దేశంలోకి అధిక విదేశీ ప్రత్యక్ష ప్రవాహాలు కొనసాగుతాయి. బంగారం దిగుమతులు 2022-23లో 37 బిలియన్ డాలర్లుకాగా, 2023-24లో 44 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. నవంబర్ వరకూ ఈ విలువ 39.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే క్రూడ్ ధరలు తగ్గుదల, సేవల ఎగుమతుల కారణంగా బంగారం దిగుమతుల భారం సర్దుబాటుకానుంది.

## నిరసనతో 25 లక్షల ట్రక్కులు..

# దెబ్బతిన్న నిత్యావసర వస్తువుల సరఫరా



**న్యూఢిల్లీ :** హిట్ అండ్ రన్ యాక్ట్ కింద ఎక్కువ శిక్ష, జరిమానా విధించినందుకు నిరసనగా దేశవ్యాప్తంగా దాదాపు సగం ట్రక్కులు నిలిచిపోయాయి. నిరసనలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. డ్రైవర్లు లారీలను రోడ్డుపై వదిలేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లలో నేడు పరిస్థితి మరింత దిగజారవచ్చు. దీనికి సంబంధించి ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (నాన్ పొలిటికల్) ఈరోజు మధ్యాహ్నం దేశవ్యాప్తంగా రవాణా సంఘాల సమావేశానికి పిలుపునిచ్చింది. ఇందులో భవిష్యత్తు వ్యూహాన్ని నిర్ణయిస్తారు. కేంద్ర ప్రభుత్వ కొత్త హిట్ అండ్ రన్ చట్టంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ చట్టానికి వ్యతిరేకంగా అన్ని రవాణా సంఘాలు డ్రైవర్లతో పాటు రోడ్లపైకి వచ్చాయి. ఈ రోజు కూడా చాలా చోట్ల ట్రాఫిక్ జామ్‌లు, బస్సులు, ట్రక్కుల సమ్మెలు నివేదించబడ్డాయి. ప్రైవేట్ బస్సులు, ట్రక్కులు, ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రైవేట్ బస్సులు కూడా ఈ సమ్మెలో పాల్గొంటున్నాయి. వాస్తవానికి, హిట్ అండ్ రన్ కొత్త చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల జైలు శిక్ష, 10 లక్షల జరిమానా నిబంధనను అమలు చేసింది. ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమృత్ లాల్ మదన్ మాట్లాడుతూ డ్రైవర్లకు మద్దతుగా ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ వచ్చిందన్నారు. ఈ విషయమై ఇవాళ మధ్యాహ్నం దేశవ్యాప్తంగా అన్ని సంఘాల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో, తదుపరి వ్యూహం నిర్ణయించబడుతుంది మరియు నిర్ణయించిన వ్యూహం ప్రకారం, నిరసన పద్ధతులను అవలంబిస్తారు. ప్రస్తుతం 95 లక్షలకు పైగా ట్రక్కులు నమోదయ్యాయని. వాటిలో ఒకేసారి 70 లక్షల ట్రక్కులు రోడ్డుపై నడుస్తున్నాయని అమృత్ లాల్ మదన్ తెలిపారు. వీటిలో 30 నుంచి 40 శాతం ట్రక్కులు రోడ్డుపైనే నిలుస్తున్నాయి. దీని ప్రకారం స్థూలంగా అంచనా వేస్తే.. ఏకకాలంలో నడుస్తున్న 70 లక్షల ట్రక్కుల్లో 25 లక్షలకు పైగా ట్రక్కుల చక్రాలు నిలిచిపోయాయి. దీంతో నిత్యావసర సరుకుల సరఫరాపై త్వరలో ప్రభావం పడనుంది.

# పాకిస్థాన్‌తో చర్చలపై భారత్ కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ :** భారత్ పై పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రయోగిస్తున్నంత కాలం రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపడవు అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. ఉగ్రవాదానికి సంబంధించి పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరపాలని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కోరుకోవడం లేదు అని ఆయన చెప్పారు. చర్చల కోసం భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు పాకిస్థాన్ చాలా కాలంగా సీమాంతర ఉగ్రవాదాన్ని ఉపయోగిస్తోందని ఆరోపించారు. అయితే, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతిస్తున్నంత కాలం రెండు దేశాల మధ్య చర్చలు జరిగే ప్రసక్తి లేదన్నారు. అయితే, భారతదేశం సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించదు అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. మేము పాకిస్తాన్ యొక్క ఉగ్రవాద విధానాన్ని రూపుమాపుతామన్నారు. గత సంవత్సరం, అప్పటి పాకిస్తాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్ భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని తన కోరికను వ్యక్తం చేశారు. అదే సమయంలో కొద్ది రోజుల తర్వాత పీఎంఎల్-ఎన్ అధ్యక్షుడు నవాజ్ షరీఫ్ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు




ముందు భారతదేశంతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు అని ఆయన గుర్తు చేశారు. పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఇబ్బంది పడుతుందని ఎస్ జైశంకర్ అన్నారు. ఆ దేశంలో క్షీణిస్తున్న విదేశీ మారకద్రవ్య నిల్వలు, అధిక ద్రవ్యోల్బణంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడుతుందన్నారు. ప్రస్తుతం దీని నుంచి బయటపడే మార్గాన్ని కనుగొనడం వారి పని.. శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడు.. వారికి భారతదేశం సహాయం చేసింది అని ఆయన చెప్పుకొచ్చారు.

## సముద్రంలో విదేశీ నౌక హైజాక్..

# రంగంలోకి భారత నేవీ

ఐరోపా ద్వీప దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్య నౌకఅరేబియా సముద్రంలో హైజాకకు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళంఅప్రమత్తమైంది. దాన్ని కాపాడేందుకు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దించింది. ఈ మేరకు భారత నేవీ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. "డిసెంబరు 14 రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ (%ఖఖమీూ%) పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంపై గస్తీ కాస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది" అని నేవీ తెలిపింది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు. నౌకపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయం చేసేందుకు భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు, ఈ తెల్లవారుజామున భారత యుద్ధనౌక విజయవంతంగా రుయెన్ నౌకను




అడ్డగించినట్లు నేవీ తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొంది. 2017 తర్వాత సోమాలియా పైరెట్లు (సముద్రపు దొంగలు) నౌకలపై జరిపిన తొలి అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నౌకాదళం హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది.

# సాగునీటి కోసం చెలిమెలు.. మానుకోట జిల్లాలో రైతుల దుస్థితి

నర్సింహులపేట, 9 : యాసంగి పంటలు సాగు చేసిన రైతులు వాటిని కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఆకేరువాగులో సాగునీరు లేక పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో ఆకేరు వాగు శివారు గ్రామాలైన కొమ్ములవంచ, జయపురం, కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, ముంగిమడుగు గ్రామాల్లోని ఆకేరును నమ్ముకొని వేసిన వరి పొలాలు ఎండిపోయే పరిస్థితులు కనిపిస్తున్నారు. 50 ఏండ్లలో ఇలాంటి కష్టాలు చూడలేదని రైతులు వాపోతున్నారు. కౌసల్యదేవిపల్లి గ్రామంలోని ఎర్పుల కొమురయ్య, నారాయణ, శ్రీరాములు, వీరన్న పొత్తుల ఉన్న బావిలో నీరు లేక ఆకేరువాగులో రింగులు వేసినా నీరు లభించడంలేదు. దీంతో జేసీబీతో మూడు సార్లు చెలిమెను లోతు తీస్తే అరగంట నీరు వస్తే మరో అరగంట నీటి కోసం వాగులో ఎర్రటి ఎండలో కమ్మల గుడిసె వేసుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

**పొలం ఎండకుండా తడుపుతున్నం**

నాకు 60 ఏండ్లు. 45 ఏండ్లుగా వ్యవసాయం చేస్తున్న. సాగునీటి కోసం ఎప్పుడూ తప్పలు పడలే. బావిలో నీరు తక్కువ కావడంతో పూడిక తీస్తే రూ.50 వేలు అయినయ్. వాగులో మూడుసార్లు గుంత లోతు తీపిస్తే రూ.21 వేలు ఖర్చయింది. అయినా నీళ్లు రాక పోవడంతో రోజూ చెలిమె నీటి కోసం ఇసుక తోడుతున్నం. 20 నిమిషాలు మోటరు నడిస్తే ఇంకో 20 నిమిషాలు ఆపుతున్నం. ఇలా ఎర్రటి ఎండలో వాగు పక్కన సర్కార్ తుమ్మ చెట్ల కింద ఉంటున్నం.

# ఖాన్ యూనిస్‌పై విరుచుకుపడిన ఇజ్రాయెల్

డెయిర్ అల్-బలా: గాజా దక్షిణ ప్రాంత నగరమైన ఖాన్ యూనిస్‌పై సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకూ ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. వైమానిక, క్షిపణి దాడులతో బెంబేలెత్తించా యి. ఇటు మధ్య గాజాలోని బురెజ్ శరణార్థి శిబిరం సమీపంలో భూతల పోరు భీకరంగా సాగుతోంది. నుసైరత్, బురెజ్ ప్రాంతాలను ఖాళీ చేయాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. గాజా సిటీతోపాటు జబాలియా శరణార్థి శిబిరం చుట్టూ పోరు సాగుతోంది. గాజా పోరులో ఇప్పటివరకూ 22,000 మంది మరణించారు. గాజాలో మానవ హననంతోపాటు తీవ్ర విధ్వంసానికి పాల్పడుతున్న

ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ న్యాయ స్థానంలో (ఐసీజే) దక్షిణాఫ్రికా కేసు వేసింది. గాజాలో సైనిక చర్యను వెంటనే ఆపేలా ఇజ్రాయెల్‌కు మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరుతూ గత వారం ద హేగ్ కేంద్రంగా పని చేసే ఐసీజేను కోరింది. ఈ కేసులో తీర్పు రావాలంటే ఏళ్లు పడుతుందని, అందుకే మధ్యంతర ఉత్తర్వులివ్వాలని దక్షిణాఫ్రికా కోరుతోంది. ఈ ఉత్తర్వులను ఇజ్రాయెల్ పాటించినా.. పాటించకపోయినా ఆ దేశాన్ని ప్రపంచంలో ఏకాకిని చేయవచ్చనేది దక్షిణాఫ్రికా ఆలోచనగా ఉంది. మరోవైపు దక్షిణాఫ్రికా ఆరోపణలను కోర్టులోనే ఎదుర్కొంటామని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

హమాస్‌కు రాజకీయ, న్యాయ రక్షణ కవచాన్ని దక్షిణాఫ్రికా అందిస్తోంద ని దుయ్యబట్టారు.

# కోటాకు మించి నీటిని వాడారు..
# తెలంగాణ సర్కారుకు కేఆర్ఎంబీ లేఖ

హైదరాబాద్ : శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి తెలంగాణ ఇప్పటికే కోటాకు మించి 4.73 టీఎంసీల నీటిని వాడుకున్నట్టు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) వెల్లడించింది.
అక్టోబర్‌లో జరిగిన త్రిసభ్య కమిటీ స మావేశ నిర్ణయం ప్రకారం తెలంగాణకు 35 టీ ఎంసీలను కేటాయించగా.. ఇప్పటికే సాగర్ నుంచి 15.38 టీఎంసీలు, శ్రీశైలం నుంచి 26.57 టీఎంసీలను వినియోగించుకున్నట్టు వివరించింది. ఈ మేరకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు లేఖ రాసింది. తెలంగాణ తాగునీటి అవసరాల కో సం ఈ ఏడాది మే చివరి వరకు 8.90 టీఎంసీ లు అవసరమవుతాయని, క్యారీఓవర్ స్టోరేజీ, తాగునీటి కేటాయించిన జలాల్లో 20 శాతాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ఆ మేరకు నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి డీఎం రాయపురే ఈ లేఖను రాశారు. క్యారీఓవర్ స్టోరేజీ అం శాన్ని ట్రిబ్యునల్‌కు అప్పగించామని, తాగునీటి వినియోగంలో 20 శాతాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలన్న అంశంపై బోర్డు సమావేశంలో ఏకాభిప్రాయం కుదరనందున నిర్ణయం తీసుకోలేదని ఆ లేఖలో స్పష్టం చేశారు.

# డాక్‌సేవక్‌ల సర్వీస్ కండీషన్లు సవరణ

**– కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడి**

హైదరాబాద్: దేశవ్యాప్తంగా తపాలాశాఖలో పనిచేస్తున్న 2.56 లక్షల మంది గ్రామీణ డాక్ సేవక్‌ల సర్వీసు కండీషన్లను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో వర్చువల్‌గా జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్ సేవక్‌లు కేంద్ర ప్రభుత్వానికి వెన్నెముకలాంటి వారనీ, వారి సేవల్ని మరింత విస్తరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామీణ డాక్ సేవక్‌కు తన సర్వీసును బట్టి మూడుసార్లు ఫైనాన్షియల్ అప్‌గ్రేడేషన్ ఉండేలా సర్వీస్ నిబంధనలు సవరించామన్నారు. 12 ఏండ్ల సర్వీసులో రూ.4,320 అప్‌గ్రేడేషన్ ఉంటుందన్నారు. అలాగే 24 ఏండ్ల సర్వీసులో రూ.5,520 అప్‌గ్రేడేషన్‌గా ఉంటుందనీ, 36 ఏండ్ల సర్వీసులో రూ.7,200 వేతన ఉన్నతీకరణ ఉంటుందని వివరించారు. అలాగే ప్రతి డాక్ సేవక్‌కూ గౌరవ వేతనంగా టైం రిలేటెడ్ కంటిన్యుటీ అలవెన్స్ (టీఆర్‌సీఏ)ను ఇస్తామని తెలిపారు. వర్చువల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు. కేంద్రమంత్రి ప్రకటనతో రాష్ట్రంలోని 10వేల మంది డాక్ సేవక్‌లకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని వివరించారు.

# ఫైలు కదిలేనా? జీతాలందేనా?

**– ఉపాధి ఉద్యోగులకు మూడు నెలలుగా అందని జీతాలు**
**– సమస్య తీవ్రతను పట్టించుకోని ఉన్నతాధికారులు**
**– కుటుంబాలు గడవక ఉద్యోగుల ఇబ్బందులు**
**– పర్మినెంట్ చేస్తారనే చిన్న ఆశతో బాధలను భరిస్తున్న వైనం**



హైదరాబాద్: ఉపాధి హామీ చట్టంలో పనిచేసే కూలీలకే కాదు ఉద్యోగులకూ సర్కారు వేతనాలివ్వడం లేదు. ఒకటికాదు.. రెండు కాదు..మూడు నెలలు నుంచి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. నెలలో ఒకటెండ్రు రోజులు కాస్త లేటుగా పడితేనే కిందామీద అయ్యే ఈ రోజుల్లో మూడు నెలలు జీతాలు రావడట్లేదంటేనే వారు పడుతున్న వ్యథలు అన్నీఇన్నీ కావు. జీతాలు అందకున్నా..అప్పులు చేసుకుని మరీ బతుకులు వెళ్లదీస్తున్నారు. 18 ఏండ్ల నుంచి పనిచేస్తున్న తమను రాష్ట్ర సర్కారు ఎప్పటికైనా పర్మినెంట్ చేయకపోతుందా? అనే చిన్న ఆశతో వారు బాధలన్నింటినీ పంటికింద భరిస్తూ కుటుంబ బాధ్యతలను నెట్టుకొస్తున్నారు. జీతాల ఫైలు ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వద్ద పెండింగ్‌లో ఉంది. 'డిప్యూటీ సీఎం సారూ..ఈనెలనైనా జీతాలు వేయించండి' అనుకుంటూ కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.
ఉపాధి హామీ చట్టం 2005 ఆగస్టు 23న ప్రారంభ మైంది. ఆ చట్ట పరిధిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 3,974 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. అందులో 392 మంది అడిషనల్ పోగ్రా మ్ ఆఫీసర్లు, ఇంజినీరింగ్ కన్సల్టెన్సీలు 289 మంది, టెక్నికల్ అసిస్టెంట్లు 2028 మంది, ఏపీలు 870 మంది, అడిషనల్ డీఆర్‌పీలు 8 మంది, సీడీ సీఎల్ఆర్ 17 మంది, జేఈ(సివిల్)లు 60 మంది, ప్లాంటేషన్ సూపర్‌వైజర్స్ 26 మంది, పీవోలు 23 మంది, ఇతర విభాగాలకు చెందిన వారు 261 మంది ఉన్నా రు. వీరికి తోడుగా 7,500కిపైగా ఫీల్డు అసిస్టెంట్లున్నారు. వీరంతా ఉపాధి హామీ కూలీలతో పనులను చేయించడం లో, బిల్లింగ్ చేయడంలో, కూలీలకు వేతనాలు అందించడంలో జరిగే అన్ని ప్రక్రియల్లోనూ పాలు పంచుకుంటారు. ఉపాధి హామీ పనులను క్రమం తప్పకుండా చేయిస్తూ కేంద్రం నుంచి వీలైనంత మేరకు ఎక్కువ నిధులను రప్పించడంలో వీరు కీలక భూమిక పోషిస్తున్నారు. వీరు 18 ఏండ్ల ఆరు నెలల నుంచి అదే పనిచేస్తున్నారు. వీరు ఉపాధి హామీ పనులు, హరితహారం, రైతు వేదికలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, నీటి నిల్వ పనులు, పండ్ల తోటల పెంపకం, మల్బరీ తోటల పర్యవేక్షణ, నర్సరీల నిర్వహణ, ఇలా 220 రకాల పనులను పర్యవేక్షిస్తున్నారు. 16 శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇంత పనిచేస్తున్న వీరికి జీతాలు మాత్రం సకాలంలో అందడం లేదు. డిసెంబర్ నుంచి వేతనాలు రాలేదు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, ఇలా మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. మార్చిలోనూ పక్షం రోజులు పూర్తయిపోయాయి. జీతమైతే ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం వీరికి సకాలంలో వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నద న్న విమర్శలు ఉద్యోగుల నుంచి వినిపిస్తున్నాయి. 'మూడు నెలల నుంచి జీతం లేక అప్పులు తెచ్చి మరీ ఈఎమ్ఐ లు కడుతున్నాను. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఇప్పటిదాకా ఎన్నడూ ఇలా కాలేదు. ప్రతి నెలా జీతం వచ్చేది' అని రాష్ట్ర కేంద్రంలో పనిచేసే ఓ ఉద్యోగి వాపోయాడు. వారు అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యావసరాల సరుకులు తెచ్చుకునేందుకు, ఇంటి అద్దెలు కట్టేందుకు అప్పులు చేసుకుని బతుకులు వెళ్లదీస్తున్నారు. వేతనాల గురించి ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నా ఎవ్వరూ పట్టించు కోని పరిస్థితి. వేతనాలకు సంబంధించిన రూ.121 కోట్ల ఫైలు సీతక్క సంతకంతో గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక శాఖకు పంపింది. అక్కడ నుంచి ఆ ఫైలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్కమార్క దగ్గర పెండింగ్‌లో ఉన్నట్టు తెలిసింది.


# దాహార్తితో వన్యప్రాణుల తండ్లాట..
# అమ్రాబాద్ అడవుల్లో అటవీ జంతువుల గోస

హైదరాబాద్: అమ్రాబాద్ ఫారెస్ట్ రిజర్వ్ (ఏటీఆర్) అటవీ ప్రాంతాల్లో తాగునీటి కోసం వన్యప్రాణులు తండ్లాడుతున్నాయి.
దంచికొడుతున్న ఎండలకు తోడు అడవిలో ఎగిసిపడుతున్న మంటలు, తగ్గిన భూగర్భజలాల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. నిరుడు అంతంతమాత్రంగా కురిసిన వర్షాలు, ప్రస్తుతం పెరిగిన ఉష్ణోగ్రతలతో అడవుల్లోని నీటి వనరులు ఎండిపోతున్నాయి. దాహార్తిని తీర్చుకునేందుకు గ్రామాలకు వస్తున్న వన్యప్రాణులు ప్రజలపై దాడికి పాల్పడి గాయపర్చడమే కాకుండా వేటగాళ్ల ఉచ్చులో చిక్కి మృత్యువాత పడుతున్నాయి. ఈ క్రమంలో వన్యప్రాణుల తాగునీటి సౌకర్యాల కల్పనకు అటవీశాఖ అధికారులు రూ.78 లక్షల నిధులు అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపారు. రెండేండ్లుగా కంపా నిధులు రాకపోవడంతో ఉన్న నిధులతో వారు నెట్టుకొస్తున్నారు. టూరిజం ఫండ్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వన్యప్రాణుల దాహార్తిని తీరుస్తున్నా, పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కావడం లేదు.
అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్) 2611.4 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. నేషనల్ టైగర్ కన్జర్వేటర్ (ఎన్టీసీఏ) అధికారిక లెక్కల ప్రకారం ప్రస్తుతం 32 పులులు, 176 చిరుత పులులు, 250 ఎలుగుబంట్లు, 10 వేలకు పైగా ఇతర వన్యప్రాణులు ఉన్నాయి. వీటితోపాటు వివిధ రకాల పక్షులు, సరీసృపాలు, కీటకాలు, ఆయుర్వేద మొక్కలు, అరుదైన వృక్షసంపద ఉన్నది. కృష్ణా నది సరిహద్దులో ఉండటంతో ఏటీఆర్‌లోకి ఇతర ప్రాంతాల నుంచి పక్షులు, జంతువులు వలస వస్తుంటాయి. ప్రతి ఏటా వన్యప్రాణుల సంతతి గణనీయంగా అభివృద్ధి చెందుతున్నది. నీటి సమస్యతో వలసొచ్చే వన్యప్రాణులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు.అడవిలో తరచూ ఎగిసిపడే మంటలతో వన్యప్రాణులు తమ ఆవాసాలను కోల్పోతున్నాయి. ఈ దశలో పరిగెత్తే సమయంలో గాయాలపాలవడంతో వాటిని మృత్యువు కబలిస్తున్నది. కొత్త ఆవాసాల్లో నీటి వనరులు దొరకక చనిపోతున్నాయి. అడవిలో నీళ్లు లేక గ్రామాల్లోకి, సమీప పంట పొలాల్లోకి రావడంతో వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. అలాగే పంటలను కాపాడుకునేందుకు కొందరు రైతులు కరెంట్ వైర్లు పెట్టడం, ఉచ్చులు బిగించడంతో వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల ఐసీఐసీఐ ఫౌండేషన్ 5 ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకులు అందించింది. వీటి ద్వారా కొన్ని రేంజ్‌ల పరిధిలో నీటి సరఫరా చేస్తున్నారు.అడవిలో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తు న్నాం. సహజ నీటి వనరుల వద్ద సోలార్ పంప్‌సెట్స్ ఏర్పాటు చేశాం. సాసర్ పిట్స్ మరమ్మతులు చేయాలని ఎఫ్ఆర్వోలకు సూచనలు ఇచ్చాం. టూరిజం ఫండ్స్‌తో ఏర్పాట్లు చేస్తున్నాం. వేటగాళ్ల నియంత్రణపై దృష్టి పెట్టాం. వేటాడితే కఠినంగా వ్యవహరిస్తాం. వన్యప్రాణులు దాడి చేస్తే నష్టపరిహారం అందిస్తున్నాం.



# అందినకాడికి దోచుకోవడమే..

**– పార్సిల్స్ పేరుతో.. సైబర్ నేరస్తుల బెదిరింపులు**
**– డ్రగ్స్, పాస్‌పోర్ట్స్ ఉన్నాయంటూ.. దండుకుంటున్న వైనం**
**– ముంబరు సైబర్ క్రైమ్ బ్రాంచ్ నుంచంటూ పోలీస్ డ్రెస్‌లో వీడియో కాల్స్**
**– డబ్బులు లేకుంటే మరీ రుణాలు పెట్టించి వసూళు**




సిటీబ్యూరో: ఇటీవల కాలంలో రోజుకో తీరులో సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయి. సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాటపట్టారు. మాయమాటలతో బెదిరించి అందిన కాడికి దోచుకుంటున్నారు. తమ పేరుతో పార్సిల్ వచ్చిందని, అందులో డ్రగ్స్, పాస్‌పోర్టులు ఉన్నాయంటూ బెదిరిస్తున్నారు. కొందరు ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి వేధిస్తున్నారు. మరికొందరు ప్రొఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసి వారి వ్యక్తిగత వివరాలన్నీ చెబుతుండటంతో బాధితులు నేరస్తులు చెప్పినట్టు చేస్తున్నారు. హనీ ట్రాప్ ద్వారా వృద్ధులు, యువకులను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా ముంబరు క్రైమ్ బ్రాంచ్ నుంచి ఫోన్ చేస్తున్నామని, అడిగిన వివరాలు చెప్పకుంటే కేసు సీబీఐకి ట్రాన్స్‌ఫర్ చేస్తామంటూ నకిలీ పత్రాలు చూపుతూ డబ్బులు గుంజుతున్నారు.

**బెదిరించి మరీ దండుకున్న నేరస్తులు**

హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితునికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వీడియో కాల్ వచ్చింది. నేను ముంబరు సైబర్‌క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నా, నీ పేరు ఇదేనా అని ప్రశ్నించాడు. ఆందోళనకు గురైన బాధితుడు అవునని సమాధానం ఇవ్వడంతో, నీకు 'ఫెడెక్స్ కొరియర్‌లో' పార్శల్ వచ్చిందని, దాన్ని పరిశీలిస్తే అందులో 5 పాస్‌పోర్ట్లు, ఒక ల్యాప్‌టాప్, 30 ప్యాకెట్స్‌లో (ఎల్ఎస్‌డీ) మాదక ద్రవ్యాలున్నాయని బెదిరించారు. మా సార్ మాట్లాడుతాడు వెంటనే ఓ రూమ్‌లోకి వెళ్లి వీడియో కాల్ చేరు అంటూ బెదిరించారు. ఆందోళనకు గురైన బాధితుడు వారు చెప్పిన విధంగా చేశాడు. నీ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని 'ఎఫ్.ఐ.ఆర్ ఎంహెచ్ 1085' పంపించారు. దాదాపు 2 గంటలపాటు విచారించిన సైబర్ నేరస్తులు పూర్తి వివరాలను సేకరించారు. కేసును మాఫీ చేయాలంటే లక్షల్లో డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుంటే కేసును సీబీఐ ముంబరు బ్రాంచ్‌కు పంపిస్తామని బెదిరించారు. అంత డబ్బులు తన వద్ద లేవని బాధితుడు ప్రాధేయపడగా, బ్యాంక్ నుంచి లోన్ తీసుకుని కట్టాలని ఆదేశించారు. వారుచెప్పిన విధంగా బాధితుడు పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.20లక్షలు లోన్ తీసుకుని వారికి రూ.19,94,101 పంపించాడు. కొద్దిరోజుల తర్వాత విషయాన్ని ఇంట్లో చెప్పడంతో అసలు విషయాన్ని గుర్తించారు. మోసపోయినట్టు తెలుసుకున్న బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఇదే తరహాలో పలువురిని మోసం చేస్తున్న సైబర్ నేరస్తులు రూ. కోట్లల్లో దండుకుంటున్నారు. ఇలా దేశవ్యాప్తంగా అమాయకులను సైబర్ నేరస్తులు టార్గెట్ చేస్తున్నారు. సైబర్ నేరస్తులు విచారణ పేరుతో బాధితుల పూర్తి వివరాలను సేకరించడంతో పాటే వారి ఇతర వివరాలన్నీ కరెక్ట్‌గా నేరస్తులు చెబుతుండటంతో బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. విచారణకు సహకరించకపోతే ఈ కేసును సీబీఐకి అప్పగిస్తామని బెదిరించడంతో నిజమైన పోలీసులుగా భావిస్తున్న బాధితులు వారు చెప్పినట్టు చేస్తున్నారు. ఓటీపీ తీసుకుని బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. బాధితులు ప్రశ్నిస్తే విచారణ పూర్తయిన తర్వాత మీ డబ్బులు తిరిగిస్తామంటూ సమాధానమిస్తున్నారు. ఈ తరహా మోసాలతో సైబర్ నేరస్తులు కోట్లలో కొల్లగొడుతున్నారు.

**తెలియని కాల్స్‌లిఫ్ట్ చేయొద్దు**

తెలియని నెంబర్ల నుంచి మెసేజ్‌లు, కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని చెబుతున్నారు. కొందరు కేటుగాళ్లు విదేశీ కోడ్ నెంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. అలాంటి కాల్స్ పట్ల అలర్ట్‌గా ఉండాలని, మెసేజ్‌లు, స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని తెలిపారు. అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవటం కన్నా అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. సైబర్ నేరస్తుల బారినపడితే వెంటనే '1930' ఆన్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

# ప్రాజెక్టుల ప్రాథమిక అంచనాలు పెంచడం అనివార్యమా?

రాష్ట్రంలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ప్రాథమిక అంచనాలు 4 నుండి 12 రెట్లు పెరగడం సహజమని, అది నేరం కాదని మాజీ నీటి పారుదల శాఖా మంత్రి కడియం శ్రీహరి నిన్న (01.03.2024) మేడిగడ్డ విలేకరుల సమావేశంలో విన్నవించారు. గతంలో రెండు టర్మ్‌లు నీటి పారుదల శాఖా మంత్రిగా ఉన్న అనుభవంతో చెబుతున్నానని, ఎక్కడైనా ప్రాథమిక అంచనా మేరకు ప్రాజెక్టు నిర్మాణం జరిగినట్లు రుజువు చేయాలని సవాల్ విసిరారు. మొదటి నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులు పాలక వర్గాలకు, కాంట్రాక్టర్లకు ఏటీఎంలుగా పనిచేస్తున్నాయి. పని ప్రారంభించేటప్పుడు వేసిన అంచనాలు పెంచడానికి వీలుగా ప్రాజెక్టుల నిర్మాణాన్ని జాప్యం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. భారీ ప్రాజెక్టులకే కాక, చివరకు మధ్యతరహా ప్రాజెక్టులు కూడా ఈ భారం నుండి తప్పించుకోలేకపోతున్నాయి. రెండు దశబ్దాల క్రితం ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలో చేపట్టిన జగన్నాధ పూర్ ప్రాజెక్టుకు ప్రాథమిక అంచనా రు.65కోట్లు కాగా, 2023 మార్చి నాటికి రు.244.66 కోట్లు వ్యయం చేయడం జరుగుతుంది. ఇంకా రు.127 కోట్లు వ్యయం చేస్తే తప్ప ప్రాజెక్టు పూర్తి అయి నిర్ణీత 15వేల ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేయలేమని కాంగ్రెస్ శ్వేతపత్రంలో చెప్పింది. గతంలో ఎకరాకు సాగునీటి వనరులు కల్పించడానికి రు.93వేల కోట్లు ఖర్చుకాగా, 2014 నుండి 2024 వరకు ఎకరాకు రు.11.20లక్షల కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నది. ఇంత ఖర్చు చేసినా సకాలంలో నీరు ఇవ్వలేకపోతున్నారు. రాష్ట్రంలో 18 భారీ ప్రాజెక్టులు, 26 మధ్యతరహా ప్రాజెక్టులు దశబ్దాలుగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి.బాధ్యత కలిగిన మంత్రిగా పనిచేసి రివైజ్డ్ పేరుతో 12–15 రెట్లకు అంచనా వ్యయం పెరుగుతుందని వాధించడం అవినీతికి కీలకంగా భావించవచ్చునా? ఏ ప్రాజెక్టునైనా నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయడానికి తగిన ఏర్పాటు లేకుండా తమకు ఉపయోగపడే ఏటీఎంగా మార్చుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా ధనాన్ని ప్రాజెక్టుల రూపంలో కొల్లగొట్టడం జరుగుతున్నది. 2014 నుండి నేటి వరకు రు.1,81,067 కోట్లు వ్యయం చేసి 15.81 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీటి వనరులను కల్పించడం జరిగింది. నేడు సాగు నీటి వనరులు కల్పించడం అత్యంత వ్యయంతో కూడుకున్నది. ఈ దురాచారాన్ని తగ్గించడాన్ని నిర్ణీతకాలంలో ప్రాజెక్టులను పూర్తిచేయడం ఒక్కటేమార్గం.మేడిగడ్డ – సుందిల్ల ప్రాజెక్టుల వ్యయాన్ని గమనిస్తే ఎన్ని రెట్లు అంచనాలు పెరుగుతున్నాయో అర్థమవుతుంది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని పాలకవర్గాలు నిరంతరం అంచనాలను పెంచుతున్నాయి. అందుకు ఈ దిగువ గణాంకాలే ఉదాహరణ. – సారంపల్లి మల్లారెడ్డి

**మేడిగడ్డ – సుందిల్లకు జరిగిన వ్యయం (కోట్లలో)**

| ప్రాజెక్టు | ప్రాథమిక అంచనా | రీడైజ్డ్ అంచనా | మార్చి 2022 నాటికి వ్యయం |
|---|---|---|---|
| మేడిగడ్డ ప్రాజెక్టు | 1849.31 | 4321.44 | 3348.24 |
| మేడిగడ్డ ఎత్తిపోతల | 2826.10 | 4915.37 | 4721.49 |
| అన్నారం బ్యారేజ్ | 1452.82 | 2565.51 | 2326.83 |
| అన్నారం ఎత్తిపోతల | 1669.23 | 3772.56 | 3003.98 |
| సుందిల్ల బ్యారేజ్ | 1248.27 | 2148.45 | 1671.80 |
| సుందిల్ల ఎత్తిపోతల | 1737.57 | 3573.78 | 2869.41 |
| మొత్తం | 10,783.30 | 21,297.11 | 17,941.75 |

# పశ్చిమ బెంగాల్‌లో 16 స్థానాలకు పోటీ

**– అభ్యర్థులను ప్రకటించిన లెఫ్ట్ ఫ్రంట్**
**– సీపీఐ(ఎం) 13, సీపీఐ 1, ఫార్వర్డ్ బ్లాక్ 1, ఆర్ఎస్‌పీ 1**



న్యూఢిల్లీ: సీపీఐ(ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ 16 లోక్‌సభ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్‌తో చర్చలు జరుగుతున్నాయని లెఫ్ట్ ఫ్రంట్ చైర్మెన్ బిమన్ బసు అన్నారు. గురువారం కోలకతాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వామపక్ష కూటమి నేతలతో కలిసి బిమన్ బసు మాట్లాడారు. 16 మంది అభ్యర్థులలో 14 మంది కొత్తవారని, యువకులని పేర్కొన్నారు. ”మేం 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాం. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తమ హైకమాండ్‌తో మాట్లాడటానికి ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్నారు. కాబట్టి, వారు తిరిగి వస్తే, ఆపై చర్చిస్తాం . ఏమి జరుగుతుందో చూద్దాం” అని బసు అన్నారు. మార్చి 16న లెఫ్ట్ ఫ్రంట్ లో భాగస్వామ్య పార్టీలైన సీపీఐ(ఎం), సీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్‌పీల మధ్య మళ్లీ చర్చలు జరుగుతాయని చెప్పారు. కొత్త ముఖాలు సృజన్ భట్టాచార్య (జాదవ్‌పూర్), దీప్సితా ధర్ (సెరాంపూర్), దేబ్రాజ్ బర్మన్ (జల్పాయిగురి), మోనోదీప్ ఘోష్ (హుగ్లీ), నీలాంజన్ దాస్‌గుప్తా (బంకురా), శీతల్ కైబర్తా (బిష్ణుపూర్), నిరబ్ ఖాన్ (బుర్ద్వాన్–పుర్బా) సీపీఐ(ఎం) తరఫున పోటీ చేయనున్నారు. కోల్‌కతా సౌత్ నుంచి సైరా షా హలీమ్, డమ్ డమ్ నుంచి సుజన్ చక్రవర్తి, కలకత్తా హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయవాదులు సయన్ బెనర్జీని తమ్లుక్, సబ్యసాచి ఛటర్జీని హౌరా నుంచి అభ్యర్థులుగా బరిలో దింపింది. జమూరియా మాజీ ఎమ్మెల్యే జహనారా ఖాన్‌ను అసన్‌సోల్ నుంచి బరిలో దింపింది. సీపీఐ(ఎం)కి చెందిన మరో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎం సాదీ కృష్ణానగర్ నుంచి పోటీ చేస్తారు. సీపీఐ నుంచి మిద్నాపూర్ అభ్యర్థిగా విప్లవ్ భట్టా, కూచ్‌బెహార్ నుంచి ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన నితీష్ చంద్రరారు, బలూర్‌ఘాట్ నుంచి ఆర్ఎస్‌పీ నేత జోరుదేవ్ సిద్ధాంతను బరిలోకి దింపాయి.

# అమెరికాలో తెలుగు విద్యార్థి దారుణ హత్య

హైదరాబాద్: అమెరికాలో మరో తెలుగు విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. బోస్టన్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ సెకండియర్ చదువుతున్న తెనాలికి చెందిన పరుచూరి అభిజిత్(20).. యూనివర్సిటీ క్యాంపస్‌లోనే హత్య చేయబడ్డాడు. ఈ నెల 11వ తేదీన యూనివర్సిటీ క్యాంపస్‌లో గుర్తుతెలియని వ్యక్తులు అభిజిత్‌ను హత్యచేసినట్టుగా తెలుస్తోంది. అయితే, సెల్ నంబర్ ఆధారంగా మృతదేహాన్ని అడవిలో గుర్తించారు. అమెరికా పోలీసులు.. ఇక, శుక్రవారం రాత్రి స్వస్థలం బుర్రిపాలెం గ్రామానికి అభిజిత్ మృతదేహాన్ని తరలించారు. అభిజిత్ మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపిస్తున్నారు. ఉన్నత ఆశయాలతో అమెరికా వెళ్లిన కుమారుడు..

# మీ హద్దుల్లో మీరుంటే మంచిది.. దాన్నే నిజం అనుకుంటే ఎలా?: రాశీఖన్నా



'తెరపై కనిపించేవన్నీ నిజాలు కావు. కేరక్టర్ పండించే క్రమంలో సాటి నటుడితో కాస్త క్లోజ్‌గా ఉంటాం. అది వృత్తి ధర్మం. దాన్నే నిజం అనుకుంటే ఎలా?' అంటూ చిరుబురులాడింది ఢిల్లీ భామ రాశీఖన్నా. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'యోధ' చిత్రం ఇటీవలే విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాలో సిద్ధార్థ్‌మల్హోత్రతో రాశీఖన్నా స్క్రీన్ కెమిస్ట్రీపై బాలీవుడ్ మీడియాలో తీవ్రమైన చర్చ నడుస్తున్నది. కొందరు నెటిజన్స్ అయితే, వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్టు రాసేస్తున్నారు.

తాజాగా ఈ వ్యవహారంపై రాశీఖన్నా స్పందించింది.

' నేను ఇంట్రావర్ట్. సిద్ధార్థ్ మల్హోత్రా కూడా ఇంట్రావర్ట్. ఇద్దరివీ త్వరగా కలిసే మనస్తత్వాలు కావు. ఇద్దరం ఢిల్లీకి చెందిన వారమే. దాంతో మా ప్రాంతం గురించి మాట్లాడుకునేవాళ్లం. అది కూడా అరుదుగానే. పైగా మేమిద్దరం పరిచయస్తులం కూడా కాదు. ఇక కెమెరా ముందుకొస్తే పాత్రోచితంగా నటించడం మా బాధ్యత. 'యోధ'లో కథ అవసరం మేర నటించాం. తెరపై మా ఇద్దరి కెమిస్ట్రీ బావుందంటే, బయట కూడా అలాగే ఉంటాం అని కాదు. మా హద్దులు మాకు తెలుసు. మీ హద్దుల్లో మీరుంటే మంచిది' అంటూ ఘాటుగా స్పందించింది రాశీఖన్నా

# మేడమ్ టుస్సాడ్స్‌లో బన్నీ మైనపు బొమ్మ.. మ్యూజియంకు క్యూ కట్టిన ఇన్‌ఫ్లూయెన్సర్స్



'పుష్ప'తో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఆ సినిమాతోనే ఉత్తమనటుడిగా జాతీయ అవార్డును అందుకొని, తెలుగులో ఆ క్రెడిట్ సాధించిన తొలి హీరోగా నిలిచారు. ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం అభిమానులకు ఆయన ఐకాన్ స్టార్. ఇప్పుడు బన్నీ కీర్తికిరీటంలోకి మరో కలికితురాయి వచ్చి చేరింది. ప్రపంచప్రఖ్యాతి చెందిన వారి మైనపు బొమ్మలను ఏర్పాటు చేసే ప్రతిష్టాత్మక మ్యూజియం దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్. ఆ మ్యూజియం వారు టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ మైనపు బొమ్మను తమ మ్యూజియంలో ఏర్పాటుచేశారు. ఈ బొమ్మను చూడటానికి మీడియా వారితోపాటు ఎంతోమంది ఇన్‌ఫ్లూయెన్సర్స్ మ్యూజియంకు లైన్ కట్టారు. ఈ మైనపు బొమ్మ పర్‌ఫెక్ట్‌గా రావడానికి అల్లు అర్జున్ నుంచి 200 రకాల కొలతలను సేకరించామని సంస్థ జనరల్ మేనేజర్ తెలిపారు. ఈ మ్యూజియంలో మైనపుబొమ్మ ఏర్పాటు చేయడం పెద్ద గౌరవం అని, ఈ గౌరవం పొందిన తొలి సౌత్ ఇండియన్ నటుడు అల్లు అర్జునే అని వారు తెలిపారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ కూడా తన మైనపు బొమ్మను సందర్శించి, నిజంగా తనను తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉందని, రియలిస్టిక్‌గా చేశారని సంస్థవారిని ప్రశంసించారు.

# రౌడీ హీరోది ప్రేమ వివాహమేనట!



ఏ విషయంలోనైనా సరే సూటిగా తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తారు అగ్ర హీరో విజయ్ దేవరకొండ. దాపరికం లేకుండా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడటం ఆయన నైజం.

ప్రస్తుతం విజయ్ దేవరకొండ తన తాజా చిత్రం 'ఫ్యామిలీస్టార్' ప్రమోషన్ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో సినిమా విశేషాలతో పాటు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలపై విజయ్ దేవరకొండ మాట్లాడారు. పెళ్లి గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ 'నేను ప్రేమ వివాహమే చేసుకుంటా. పెళ్లి చేసుకొని తండ్రి కావాలని ఉంది. అయితే నా పెళ్లికి ఇంకా టైముంది.

నేను పెళ్లాడబోయే అమ్మాయి నా పేరెంట్స్‌కు తప్పకుండా నచ్చాలి' అన్నారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. తమిళంలో కూడా కొన్ని కథలు విన్నానని, త్వరలో ఆ సినిమాలు కార్యరూపం దాల్చుతాయని విజయ్ దేవరకొండ తెలిపారు. తమిళనాడులో ఈ సినిమాను 250 థియేటర్లలో విడుదల చేస్తున్నామని నిర్మాత దిల్‌రాజు పేర్కొన్నారు. పరశురామ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. 'గీత గోవిందం' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ-పరశురామ్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిదే కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

# ఒక రోజు ఆలస్యంగా తెలుగులోకి జీవీ ప్రకాశ్ 'డియర్'



జీవీ ప్రకాశ్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న కామెడీ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకుడు. వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి.పృథ్వీరాజ్ నిర్మాతలు.

ఈ సినిమా తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న, తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న ఒక్కరోజు తేడాతో విడుదల కానున్నాయి. తెలుగు వెర్షన్‌కి సంబంధించిన ఆంధ్ర థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలు చేయగా, తెలంగాణ థియేట్రికల్ హక్కులను ఏషియన్ సినిమాస్‌వారు దక్కించుకున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానున్నదని మేకర్స్ తెలిపారు. జీవీ ప్రకాష్ స్వరాలందించిన ఈ చిత్రం పాటలు తమిళనాట యూత్‌ని బాగా అలరిస్తున్నాయని, త్వరలో తెలుగులోనూ విడుదల కానున్నాయని నిర్మాతలు తెలిపారు. కాళీ వెంకట్, ఇళవరసు, రోహిణి, తలైవాసల్ విజయ్, గీతా కైలాసం, నందిని తదితరులు ఇతరపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ సుందరమూర్తి.

# టిల్లు స్క్వేర్ వందకోట్లు వసూలు చేస్తుంది: నిర్మాత సూర్యదేవర నాగవంశీ



"టిల్లు స్క్వేర్' చిత్రానికి విడుదలైన అన్ని కేంద్రాల్లో అద్భుతమైన స్పందన లభిస్తున్నది. ఉగాది, రంజాన్ పండుగలతో పాటు వేసవి సెలవులు ఉండటంతో వందకోట్ల కలెక్షన్స్ వస్తాయనే నమ్మకం ఉంది' అన్నారు సూర్యదేవర నాగవంశీ.

ఆయన నిర్మాతగా తెరకెక్కించిన 'టిల్లు స్క్వేర్' చిత్రంలో సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించారు. మల్లిక్‌రామ్ దర్శకుడు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ 'సబ్జెక్ట్‌పై నమ్మకంతో మంచి బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మించారు. ఆల్ ఆడియెన్స్ అద్భుతం అంటున్నారు' అని చెప్పారు. తాను పోషించిన లిల్లీ పాత్రకు మంచి స్పందన లభిస్తున్నదని అనుపమ పరమేశ్వరన్ ఆనందం వ్యక్తం చేసింది. సినిమా ఆద్యంతం ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారని దర్శకుడు పేర్కొన్నారు.

# పెళ్లి చేసుకున్న '96' మూవీ జంట.. క్లారిటీ ఇచ్చిన మేకర్స్



కోలీవుడ్ స్టార్ నటులు విజయ్ సేతుపతి, త్రిష జంటగా నటించిన చిత్రం 96. 2018లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకుంది. అయితే ఈ సినిమాలో విజయ్ సేతుపతి, త్రిష చిన్ననాటి పాత్రల్లో గౌరీ కిషన్, ఆదిత్య నటించిన విషయం తెలిసిందే. వీరిద్దరూ చేసిన రామ్, జాను పాత్రలు అప్పట్లో సెన్సేషన్ సృష్టించాయి. చిన్నప్పటి త్రిషగా జాను పాత్రలో గౌరీ కిషన్ మెప్పిస్తే.. చిన్నప్పటి విజయ్ సేతుపతి 'రామ్' పాత్రలో ఆదిత్య కనిపించి ప్రేక్షకులను ఫిదా చేశారు. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఒక ఫొటో కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే ఇది నిజమైన పెళ్లి కాదని సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇలా చేశారని సమాచారం.

వివరాల్లోకెళితే.. గౌరీ కిషన్, ఆదిత్య తాజాగా నటించిన చిత్రం 'హాట్ స్పాట్'. విఘ్నేష్ కార్తీక్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బాలమణిమార్భన్ %ఖ జీ%, సురేష్ కుమార్, గోకుల్ బెనోయ్ సంయుక్తంగా నిర్మించారు ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆదిత్య, గౌరీ కిషన్ పెళ్లి చేసుకున్నట్లు కొన్ని ఫొటోలను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు నిజంగానే ఆదిత్య, గౌరీ కిషన్ పెళ్లి చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కొందరైతే ఏకంగా వారిద్దరికి శుభాకాంక్షలు కూడా చెప్పారు. అయితే తాజాగా దీనిపై మేకర్స్ స్పందిస్తూ ఇది ప్రమోషన్స్‌లో భాగంగా చేసినట్లు తెలిపారు.

# 'లైలా'గా కనిపించబోతున్న విశ్వక్‌సేన్.. మోషన్ పోస్టర్ రిలీజ్




మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో ప్రేక్షకుల ముందుకు హిట్ అందుకున్న ఈ హిరో మే 17న 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అంటూ రాబోతున్నాడు. అయితే ఈ కుర్ర హీరో పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా విశ్వక్ నటిస్తున్న తాజా ప్రాజెక్ట్‌లు వరుస అనౌన్స్‌మెంట్లు ఇస్తున్నాయి. ఇక విశ్వక్ నటిస్తున్న ప్రాజెక్ట్‌లలో ఒకటి %ఖా%12. ఈ ప్రాజెక్ట్‌ను భగవంత్ కేసరి లాంటి బ్లాక్ బస్టర్ హిట్టందించిన షైన్ స్క్రీన్ నిర్మాణ సంస్థ నిర్మిస్తుండగా తాజాగా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు 'లైలా' అనే టైటిల్ ని పెట్టారు. ఇక ఈ సినిమాలో తాను లేడీ గెటప్‌లో కనిపించబోతున్నట్టు ప్రకటించాడు విశ్వక్‌సేన్. కొత్త దర్శకుడు రామ్ నారాయణ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతుండగా.. ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఇన్‌సైడ్ టాక్. తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించగా.. రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నారు.

విశ్వక్‌సేన్ మరోవైపు రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న విశ్వక్ సేన్ 10 (%ఖా% 10) లో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది.. ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు.

# ఫైట్ వేణుమా ఫైట్ ఇరుక్కు.. వైరల్ స్పీచ్‌పై తొలిసారి స్పందించిన దిల్ రాజు



టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్ ప్రస్తుతం 'ఫ్యామిలీ స్టార్' ప్రమోషన్స్‌లో బిజీ బిజీగా గడుపుతున్నారు.

ఈ సినిమా ఏప్రిల్ 05న తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మూవీ తమిళ ట్రైలర్‌ను తమిళనాడులో లాంచ్ చేశారు. ఇక ఈ ఈవెంట్లో దిల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నాడు.

నేను తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ సర్‌తో వారిసు (వారసుడు) సినిమా చేశాను. ఆ సినిమా ఆడియో ఫంక్షన్‌లోనే ఫైట్ వేణుమా ఫైట్ ఇరుక్కు.. సాంగ్ వేణుమా సాంగ్ ఇరుక్కు.. కామెడీ వేణుమా కామెడీ ఇరుక్కు అనే డైలాగ్ చెప్పాను. ఆ స్పీచ్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఇది వైరల్ అయిన అనంతరం విజయ్ సర్‌ను కలిసినప్పుడు తమిళనాడులో మోస్ట్ పాపులర్ ప్రొడ్యూసర్ నువ్వే ఇప్పుడు అన్నాడు. నేను ధన్యవాదాలు చెప్పాను. ఆరోజు ప్రేక్షకులలో, అభిమానులలో ఎనర్జీ నింపడానికి అలా చెప్పాను. నాకు తమిళం రాదు. తమిళంలో పదాలు తెలుసు కానీ కలిపి మాట్లాడటం రాదు. అంటూ దిల్ రాజ్ చెప్పుకోచ్చాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం (%ఖతీఖంబతీఖఎ%) 'ఫ్యామిలీ స్టార్' సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది.

# నాకు కూడా పెళ్లి చేసుకోవాలని ఉంది

## : విజయ్ దేవరకొండ



టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ, దిల్ రాజ్ పాల్గోన్నారు. అయితే ఈ ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ సినిమాతో పాటు తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. యూనివర్సల్ కంటెంట్‌తో 'ఫ్యామిలీస్టార్' వస్తుంది. ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఏప్రిల్ 5న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నాం. రెండు వారాల తర్వాత మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నాం. ఇక పెళ్లి గురించి చెప్పాలంటే.. నాకు కూడా పెళ్లి చేసుకోవాలని ఉంది. ప్రేమ వివాహమే చేసుకుంటా.. అలాగే నా పేరెంట్స్‌కు ఆ అమ్మాయి తప్పక నచ్చాలి అంటూ విజయ్ తెలిపాడు.

# రెండు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేస్తున్న కొత్త సినిమా!

బిగ్‌బాస్ బ్యూటీ దివి వాద్యా హీరోయిన్‌గా మారి నటించిన చిత్రం లంబసింగి. అందమైన ప్రేమ కథగా తెరకెక్కిన ఈ సినిమా కోసం దివి చాలానే కష్టపడింది. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. థియేటర్ లో బెడిసికొట్టిన ఈ సినిమా.. ఓటీటీలో అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యింది. ఓటీటీలో స్ట్రీమింగ్‌కు ముహూర్తాన్ని కూడా ఫిక్స్ చేసుకుంది. ఓ పోలీస్ కానిస్టేబుల్, ఓ నక్సలైట్ కూతురు మధ్య విశాఖ మన్యంలో జరిగే అందమైన ప్రేమ కథగా లంబసింగి చిత్రం తెరకెక్కింది. ఎన్నో ఏండ్ల నిరీక్షణ తర్వాత ఈ సినిమాతో హీరోయిన్ అవ్వాలన్న దివి కోరిక నెరవేరింది. కానీ సక్సెస్ రుచిని మాత్రం చూడలేకపోయింది. మార్చి 15న రిలీజైన ఈ సినిమా ప్రేక్షకులను థియేటర్లలోకి రప్పించలేకపోయింది. రెండు వారాల్లోపే ఈ సినిమా థియేట్రికల్ రన్ ముగియడంతో తొందరగానే ఓటీటీలోకి తెచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**